రామాయణం

విచారణ

భరతుడు


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020010004437

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014


భరతుడు

శ్రీ

భరతుఁడు

(లేక)

పట్టాభిషేక భంగము

★

Approved for Class use for Nondetailed Study for Higher Forms

Fort St. George Gazette Supplement I-B

MAY 14 - 1946

[illegible]

[illegible]

బ్ర॥ శ్రీ, దుర్భా-సుబ్రహ్మణ్యశర్మగారిచే

[illegible]

★

VADLAMUDI RAMAIAH,

EDUCATIONAL PUBLISHER,

NELLORE.

[వెల రు. **0 - 12 - 0**

పీఠిక

రామాయణములోన లేని నీతులుగాని ధర్మోపదేశములుగాని లేవు. మఱియు నవి కేవలములు గాక, యత్యుత్తమ కథాసంవిధానముతోడ సంబంధపడి యుండుటనుబట్టి, పాఠకులయొక్కయు, శ్రోతలయొక్కయు హృదయముల కప్రయత్నముగ నెక్కుశక్తిగలిగి వెలయుచున్నవి. రాముని సత్యసంధత. సీత పాతివ్రత్య మిత్యాదు లాబాలగోపవిదితములు. ఈ మహా పాత్రల యద్భుతప్రకాశము నెదుర, ఇంచుమించుగఁ దుల్యములైన యితర పాత్రల సుచరితములు దివ్వియలదరి దీపములవలె నగుచున్నవి. ఇట్టి పాత్రములలో భరతుఁడొక్కఁడు. ఈయన శీల మతిలోక సౌభ్రాత్ర సంపన్నము. ఈయన సుచరితము రామాయణములోని యే పాత్రముయొక్క సుచరితమునకును వెనుకఁబడునది గాదు. బాలుర యుద్బోధమునకై యీయననుగూర్చి సులభమైన యొక్క వచనగ్రంథము వ్రాయవలయునని చిరకాలమునుండి నాకు స్ఫురించియుండెను. కాని తీఱిక లేమిఁజేసి నేఁటివఱకు నప్పని యొనర్పఁజాలనైతి. ఈ పుస్తకమును జదివి, ప్రపంచయాత్రలోఁ గుటుంబ సౌఖ్యమున కావశ్యకములైన విషయములలో నొక్కటియైన భ్రాతృభక్తిని, ఆంధ్రబాలురు కొంతయైన నలవరించుకొందురేని నా ప్రయాసము సఫలమయ్యె నని తలంచెద.

దుర్భా-సుబ్రహ్మణ్య శర్మ.

శ్రీ

భరతుఁడు

ప్రథమాధ్యాయము

పూర్వకాలమున నయోధ్యాపట్టణమును దశరథుఁడను రాజు పాలించుచుండెను. ఆతనికిఁ గౌసల్యయనియు సుమిత్ర యనియుఁ గైకయనియుఁ గుణశీల రూపయుతలైన భార్యలు మువ్వురుండిరి. సకలైశ్వర్య సంపన్నుఁ డయ్యు, నన్న రేశ్వరుఁడు చిరకాలము పుత్త్రసంతానము లేకునికికి ఖిన్నుఁడై గురుజనుల యుపదేశమువలనఁ బుత్త్రకామేష్టి యను యజ్ఞమును గావించి తత్ఫలమ్ముగఁ గౌసల్యవలన శ్రీరాముని, సుమిత్రవలన లక్ష్మణ శత్రుఘ్నులఁ, గైకవలన భరతుని, బుత్త్రులుగాఁ బడసెను. నృపకుమారకుల మను గర్వ మిసుమంతయును లేక, యీ బాలకులు పెద్దలయెడ గౌరవమును, సమానులయందు సౌహార్దమును, బీదసాదలయందుఁ గరుణయుఁ గలిగి తండ్రికి మిగులఁ బ్రియులై వినయ సౌశీల్యాది సుగుణసంపత్తితోడ వర్ధిల్లుచుండిరి. వీరిలోఁ బెద్దవాఁడైన రాముఁడు యుక్తకాలమున రాజకుమారకులకుఁ గావలయు

ధనుర్విద్యాది విద్యలన్నిటిని గ్రహించి, మిథిలాపురాధీశ్వరుఁ
డైన జనకమహారాజు తన కుమారిక వివాహ విషయమున
నుంకువగా విధించిన శివధనుర్భంగమును గావించి సీతాదేవిని
బెండ్లియాడెను. తుల్యసత్త్వశీలురగు తమ్ములును జనకుని
యితర కుమారికలను బెండ్లియాడిరి.

దశరథుఁడు సూర్యవంశపు రాజులందఱిలో నెల్ల
దెసలఁ గడుఁగడిమికలవాఁడయ్యును, లేక లేక వృద్ధదశయందు
గలిగిన కుమారకులు కావున, రామాదులయెడల నగ్గలపు
గారవముగలిగి, వారిక్షేమమునుగూర్చి మిగుల భయశీలుఁడై
యుండెను. కొడుకులు యౌవనస్థులై తమ కాంతలతోడి
కాఁపురముచేయుచున్నను, వృద్ధనృపతి తన తనయుల సేమము
నేమఱక వారు గావింపఁదగిన కార్యములుగూఁడ దానగ్గున
రించుచుఁ గంటిని రెప్పవలె వారిఁగాపాడుటయందును జాగరూ
కుఁడై మిగుల మోహమునఁ బ్రవర్తిల్లుచుండెను. ఈ
రాకొమరులు నిసర్గశౌర్యమునఁ గావించు కొన్ని కొన్ని
కార్యము లీతనికి భయహేతువులై యుండెను. వేఁటకేఁగి
వారు మరలి వచ్చుట కొకపూఁట యాలస్యమైన, నది
దశరథున కొక యుగముపోలెఁదోఁచుచుండెను. తురంగా
రోహణాదులయందును, మల్లశాలలయందును నీ కుమారులు
చూపు శక్తిసాహసముల కీర్తిఁడు వెలుఁగుపడుచుం, వీరిఁగాపా
డుటకు వేయివేల్పులకు మ్రొక్కుచుండు. వ...యముసకు

బూర్వము, రామచంద్రుని విశ్వామిత్రువెంటఁ బంపవలసి వచ్చినపుడు, దశరథునకుఁ గలిగిన సంతాపమునకుఁ బారము లేదు. శ్రీరాముఁడు తాటకామారీచులను పరిభవించుట మిథిలలో వివాహమహోత్సవమునుఁ గౌశికునివలన వినియు, నావల నయోధ్యకు వచ్చుదారిలో రామచంద్రుఁడు పరశురాముని నోడించుట ప్రత్యక్షముగఁ జూచియు, దశరథుఁడు తన కుమారులు కన్నులుదెఱువని చిన్నపాపలనియే తలంచుకొనుచుండెను. తల్లిదండ్రులకు బిడ్డలయెడ నుండు వాత్సల్యము వర్ణనాతీతము గదా! అట్టి పితృఋణమును బుత్త్రుఁడేమి చేసి తీర్చుకొనఁగలఁడు?

రామచంద్రుఁ డిప్పటికెల్లవిధముల సామ్రాజ్యమునకు వచ్చుట కర్హుఁడుగా నుండెను. బలపరాక్రమాదులయందును, రాజనీతినైపుణ్యమునను, బ్రజాభిప్రాయ పరిజ్ఞానమందును, ఈతఁడు తండ్రికిన్ మిన్నయై పౌరజనుల యనురాగమునకుఁ బాత్రుఁడై నెలయుచుండెను. నానాఁట వార్ధక మలముకొను కొలఁది, దశరథుఁడు రాజ్యమును రామచంద్రునికిచ్చి తాను సుఖముగనుండవలయునని తలఁచుచుండెఁగాని, 'పసికూనకీతని కిప్పుడీ భారము తలఁబెట్టనేల? నిర్విచారులై కుమారులు సుఖముండుదురుగాక. ఈ భారమును నేనే యింకఁగొన్ని దినములు వహించెదను' అని యా మాట త్రోసివేసికొనుచుండెను. కౌసల్యయు దశరథునితోడఁ 'కుమారులు పెద్ద

వారయురి. రాజకార్యములు వారు నిర్వర్తించుకొనఁగలరు. పెద్దతనమును నింకను మీకీ ప్రయాసమేటికి?' అని యుప్ప టప్పటికి బోధించుచుండెను. కాని పుత్రస్నేహమునఁ జేసి, కష్టముల కెల్లనోర్చి దశరథుఁడే యఖండమహీమండల పరిపాల నము గావించుచుండెను. ఇట్లు కొంతకాలము జరుగఁగా దశ రథున కిఁకఁ దాను రాజకార్యములు చక్కఁగా నిర్వహింప నేర నను భయము దోఁచెను. అతఁడు మంత్రులతోను సామంతులతోను రాజ్యమందలి ప్రజలతోను నాలోచించి రామునకుఁ బట్టాభిషేకము సేయ నిశ్చయించి, రామ చంద్రుని మంతనమునకుఁ బిలిపించుకొని "నాయనా! నన్ను జరాభరము గ్రమ్ముచున్నది. అనేక సంవత్సరములనుండి రాజ్యమును వహించిన నా భుజమున పటుత్వము సన్నగిల్లు చున్నది. కార్యముల దెస నాకుఁ జాగ్రత్తయుఁ దగ్గిపోవుచున్నది. ఇఁక నీ సామ్రాజ్యభారమును నేను వహింపఁజాలను. అనేక సంవత్సరములు బ్రతికి యనేకములైన యజ్ఞములఁజేసి సర్వ కామములను సంపూర్ణముగా ననుభవించితిని. నాకు మన స్సులో నొక్క కొఱంతయును లేదు. నిన్ను యువరాజుం గావించి చూడవలయునను కోర్కి దక్క వేఱేదియును లేదు. నీవు రాజ్యమునకువచ్చుట ప్రజలకెల్ల మిగుల నభీప్సితముగా నున్నది. నీవు నామాట కాదనక యీ రాజ్యమును బరిగ్ర హింపవలయును. ఇట్లు నిన్ను వేగిరించుటకు నితర కారణము

లును గలవు. నాకుఁ గొన్ని దినములుగా నిద్రపట్టకున్నది. దుస్స్వప్నములగుచున్నవి. గ్రహచారవిదులగు జ్యోతిష్కు-లును నాకిప్పుడు మంచి దినములు కావని వచించుచున్నారు. ఈ దుర్నిమిత్తముల వలన నాకు మరణమో లేక యితరమైన యమంగళమో వాటిల్లునని తోఁచుచున్నది. శరీరములు శాశ్వతములు కావుగదా! నా కన్నులయెదుట నిన్ను యౌవ రాజ్యమున కభిషిక్తునిగాఁ జేసి యాయానంద మనుభవింప వలయునని యున్నాఁడను. నేఁడు పునర్వసు నక్షత్రము. రేపు పుష్యమి. రేపటిదినము నీవు రాజ్యము గ్రహించుటకు బాగుగా నున్నదని వసిష్ఠుఁడు మొదలగు పెద్దలు చెప్పినారు. ప్రయత్నములును జరుగుచున్నవి. నీవు నామాట కెదురాడక యియ్యభిషేకమునకొప్పుకొనవలయును. నీవునుసీతాదేవియు నేఁటిరాత్రి యుపవసించి రేపు పట్టాభిషేకమహోత్సవము నకు సిద్ధపడవలయును. ఇదిగాక, నామనస్సులో నింకొక యభి ప్రాయమున్నది. భరతుఁడు తన మేనమామ యింటికిఁబోయి యున్నాఁడుగదా! అతఁడు రాకమున్నే యీకార్యము జరుగ వలయు, ఏలన, మనుష్యుల సంకల్పము తెలియఁగరాదు. ఏవేళకు నెట్టి బుద్ధిపుట్టునో యెవరు చెప్పఁగలరు? అతఁడు ధర్మమార్గవర్తియగుట నిజము. ఐనను, ఏలొకో యాతని విషయమున నాయుల్లము సంశయముపాలగుచున్నది. దీనిఁ గూర్చి నీయభిప్రాయమెట్లున్నను, రేపటి మహోత్సవము

నను నీ వాయితపడవలయును" అనిచెప్పి రామచంద్రుని తన మాట కొప్పుకొనునట్లు చేసెను.

ఈశుభవార్త తెలియఁగానే సహజముగానే మిక్కిలి రమణీయముగానుండు నా యయోధ్యాపురము క్షణకాలములో నపూర్వశృంగారములతోడ నమరావతీపురమును బురుడించుచుండెను. రామచంద్రుని యనుమతికై యెదురుచూచుచున్న ప్రజ లీ శుభవార్త చెవుల సోఁకఁగానే తమ గృహంబుల నెల్ల నలంకరించుకొని సూర్యోదయమున కెదురుచూచుచుండిరి. ఎక్కడఁ జూచినను మంగళవాద్యనిస్వనములే. ఎక్కడను రంగవల్లులే. ఎక్కడను దోరణములే. ఆరాత్రి పట్టణములో నిద్రపోయినవారు లేరు. రామచంద్రుని గుణముల నొండొరులతోడఁ జెప్పుకొనువారును, సీతాదేవి సౌశీల్యము ప్రశంసించువారును, దశరథుని గుణకథనము చేయువారునై కార్యములు మఱచి యెల్లరును 'ఎప్పుడెప్పుడు ప్రొద్దుపొడుచునా? ఎప్పుడు పట్టాభిషేకము వర్తిల్లునా? చూతు' మని తహతహ పడుచుండిరి.

ద్వితీయాధ్యాయము

ఒక కార్యమునుగూర్చి తీవర పడువారికి నిమిష మొక్కయేఁడుగాఁదోఁచునుగదా! పౌరులు రాత్రిగడియల నెట్లో గడుపుచుండిరి. వేకువ కావచ్చెను. ఆకాశమున సందులేక నిండియున్న నక్షత్రములెల్ల నదృశ్యములై యెక్కడ నెక్కడ నొకొక్కచుక్క గాన్పించుచుండెను. అదియును బ్రకాశమును గోల్పోయి క్రమముగా నంతర్ధానమగుచుండెను. అరుణోదయమైనది. కౌసల్యయొక్కయు, సుమిత్రయొక్కయు సౌధము లలంకార భరితములై కన్నులపండువు గావించుచుండెను. దాసీజనులు సరభసముగా వచ్చుచుఁబోవుచుండిరి. కైకయొక్క మేడ యొక్కటిమాత్ర మెప్పటివలె నుండెను. ఓహో! ఏమిది? కైకకు రాముని పట్టాభిషేకమన్న నని ష్టమా? కాదు. దశరథుఁడు కైకకీవార్త తెలిసిన విఘ్నమాచరించునని దీనిఁ దెలుపవల దనియెనా? కాదు. కైక, ముగ్గురు భార్యలలోను దశరథునకు మిక్కిలి ప్రియురాలు. రామునకుఁ గడుఁ గూర్చునది. ఈశుభోదంతమును దానుగానే కైకకుఁజెప్పి యాప్రీతివలన మన్ననలు వడయువాఁడై దశరథుఁ డీవార్త పరిచారికలచేతఁ జెప్పిపంపఁడయ్యె. అందుకొఱకే కదా యతఁడిప్పుడు వఱువాతలేచి సంధ్యాకృత్యములు దీర్చి యుచిత వేషముతోడఁగైకేయిసౌధమునకు వచ్చుచున్నాఁడు. ఈ సమయమున దశరథుని మనస్సులోని సంతోష మనర్ఘళ

ముగా నుండెను. ఇట్టి సంతోషము నింతకుమున్నతఁ డనుభవింపలేదు. ఇఁక ముందేమైన ననుభవించునో! ఎవఁడు చెప్పఁగలఁడు? దైవసంకల్పములు గూఢములు గదా !

మంథరయనునది కైకయొక్క దాసి. దీని జన్మస్థానమేదియో, తల్లిదండ్రులెవ్వరో యెవ్వరికిని దెలియదు. కైకకే తెలియదు. తన బంధుగులయిండ్లలో దాసిగానున్న దీనిని కైక యత్తవారియింటికి వచ్చునపుడు కూడఁ దోడ్కొని వచ్చెను. ఇది పరిచారికయయ్యు నెట్లో కైకయొద్ద మిక్కిలి విశ్వాసము సంపాదించికొని యామెకు బహిఃప్రాణమువలె నుండెను. ఈ దినము మంథర యెప్పటివలెఁ దన యజమానురాలికన్న ముందుగా నిద్రలేచి కన్నులు పులుముకొనుచు మేడయొక్క పురోభాగమునకువచ్చి యిటునటు పట్టణమువంకఁజూచి, ధ్వజపతాకాదులతోను, మంగళచిహ్నములతోను సర్వత్ర అలంకృతమైయున్న పురవీథులనుగాంచి యాశ్చర్యపడి క్రిందికివచ్చి కౌసల్యయింటికి వడివడిగాఁ బోవుచున్న యొక్క చెలికత్తెను గాంచి యీ శృంగారములకెల్లఁ గారణమేమియని యడిగెను. ఇంత ప్రసిద్ధమైన యుదంతము నెఱుంగమికి నాచేటిక మంథర నపహసించి శ్రీరాముని పట్టాభిషేకవిషయము సంక్షేపముగాఁ జెప్పి తన త్రోవను దాను బోయెను. ఈ యుపహాస్యమువలన నే కోపమువచ్చెనో, కాక రామచంద్రునియెడ నీవఱకే మంథరకుఁ గోపముండెనో యెవ్వరును జెప్పనేరరు. కాని రాముని

పట్టాభిషేకవార్త చెవి సోఁకఁగానే మంథర కెట్టులైన నాపని కాకుండఁ జేయవలయునని దృఢమైన నిశ్చయము గలిగెను. ఎట్లయినను, మంథర నిర్భాగ్యురాలే. తనకుఁ బట్టాభిషేకవార్త ముందుగాఁ దెలియలేదన్న కినుకతో దానికివిఘ్నము గలిగింప వలయునని తలఁచియున్నఁదనయధికారమేమి? పొట్టకూటికై కైకేయినాశ్రయించిన నీచజాతివనిత. రాజకార్యములుతనకుఁ దెలియనే వలయునా? అటుగాక రామచంద్రునెడ నీవఱకే ద్వేషమున్నయెడల, నతఁడు లోకోత్తర గుణరత్న రత్నాకరుఁడు. ఏద్దియేని యన్యాయమున్నయెడల;మంథరనశిక్షించి యుండుఁగాని యూరక శిక్షించియుండఁడు. మాకుఁజూడ నీ నిర్భాగ్యురాలు మేలోర్వఁజాలనిది ఇట్టి స్వభావము లోకములోఁ గొందఱకుఁగలదు. ఒరులకు మేలుసంఘటిల్లు నవసరములఁ గొంద ఱది తమ మేలుగాఁ దలఁచి సంతోషించుచుండఁగాఁ గొందఱు చూడలేక లోలోపలఁ గుములుచుందురు.

'క. పరులభ్యుదయమునను విద్యా
పరిణతికి [illegible]మునకు బలమునకును మనం
[illegible]రియఁగ ససహ్యపడు న
న్నరుఁడు [illegible]వులు లేని వేఁపఁబడు నధిపా!'

యని భారతి ముగ్గడించుచున్నది.

ఈ వార్త చెలికత్తియ చెప్పఁగానే, మంథర త్వరితగతి మేడమీఁదికిఁ బోయెను. అక్కడఁ గైక యింకను సుఖముగా శయనించియున్నది. పాపపుఁదలంపులులేని సుచరిత్రల

కెట్టి సుఖనిద్రిఘటిల్లునో యట్టి సుఖనిద్రినుండి కైకేయి యింకను లేవలేదు. మంథర చివాలునఁ బోయి కైకను నిద్రనుండి లేపెను.

కైక—ఏలనన్నిట్లు మేల్కొల్పుచున్నావు. ఇంకనుజక్కఁగాఁ దెల్లవాఱలేదు. (గవాక్షమునుండి యాకసమునఁబరికించి) అవిగో ! నక్షత్రములుగూడ నన్నియు నంతరింపలేదు.

మంథర:— తెల్లవాఱలేదా ? తెల్లవాఱినది- అంతయుఁ దెల్ల వాఱినది – రాజ్యము – భోగము – అన్నియు

కైక :—నీమాటలు నాకర్థముకాలేదు. ఏమివిపత్తువచ్చినది? ఏల యుదయముననే యిట్టికాఱులు పేర్లుచున్నావు ?

మంథర:— కాఱులా ? కావు, కారలు- కారాగృహములు.

కైక:— (లేచికూర్చుండి)ఏమీ? కారాగృహములా ? ఎవ్వరికి ! నీ వక్రోక్తిచాలించి యథార్థము వచింపుము.

మంథర :— విపత్కాలమున మంచిమాటలును వక్రోక్తులుగాఁ దోఁచును.

కైక:— కారాగృహములంటివే, ఎవరికి ?

మంథర; — నీకును – నీకొడుకునకును.

కైక:— ఛీ ! అప్రియదర్శినీ ! ఏమి మాటలాడుచున్నావు ? మా రామభద్రుఁడు సుఖంబుండఁగా నెవ్వఁడీయప్రియము మాకొనర్పఁగలఁడు ?

మంథర:— లేచి పురమువంకఁజూడుము! ఎట్టియలంకార ములో! ఎట్టి పచ్చతోరణములో! ఎట్టి ధ్వజపతాకాదులో!

కైక:— ఐన నేమి? ఇవన్నియు మంగళోన్నతిని సూచించునుగాన వానిఁజూచి భయపడవలసిన దేమున్నది?

మంథర:— ఏమియు లేదు. నీవును నీకొడుకును సుఖమున్న నివన్నియు నుండవలసిన వే.

కైక:— మాకు సుఖముగాక యేమి కొఱత? ప్రాణేశ్వరుఁడు దశరథుడును, కుమారత్నము రామచంద్రుడును సుఖముగానుండగా!

మంథర:— ఆ రామచంద్రుఁడే యిన్నియనర్థములకు మూలము.

కైక:— (కోపముతో) నీయధిక ప్రసంగము లికఁ జాలింపుము. రఘుకులాలంకారుని - రామచంద్రునే - యధిక్షేపించుచున్న దానవు?

మంథర:— కైకా! నీవెంత ముగ్ధురాలవు. జరుగుచున్న కృత్రిమ వ్యాపారముల నెఱుఁగక, హితోపదేశము చేయవచ్చిన నన్నే, యిట్లు విదిలించి వైచుచున్నావు.

కైక:— నీవన్నమాట నాకుఁ దెలియకున్నది, రాముఁ డేమైన నాకపకారము దలచెనా?

మంథర:— కాదు, దశరథుఁడే.

కైక:—నమ్మజాల. నాప్రాణేశ్వరుఁడు నాకపకారముఁదలఁచె నన్నమాట యెన్నఁటికిని నమ్మజాల.

మంథర:—ప్రాణేశ్వరుఁడు! ఔను- ప్రాణముల కీశ్వరుఁడు గనుకనే - వానిందీయ నిశ్చయించెను.

కైక:—దశరథుఁడు నాప్రాణములఁ దీయ నిశ్చయించెనా? మందరా:— ! నీకు నిక్కముగాఁబిచ్చిపట్టినది.

మంథర:—నాకుఁగాదు. నాయజమానురాలవైన నీకే కుదుర్చరాని పిచ్చిపట్టినది. కాకున్న రామచంద్రునిదెస నిట్టి ప్రీతిని నింతువా? రేపు - రేపుకాదు నేఁడే - రామచంద్రుఁడు పట్టాభిషిక్తుఁడై నిన్నునునీకొమరుని రాజ్యము నుండి వెడలఁదఱిమెనేని...

కైక:—మంథరా! నీయభిప్రాయము నాకుఁదెలిసినది. శ్రీరాముని యౌవరాజ్యమున కభిషిక్తునిఁజేయ దశరథుఁడు నిశ్చయించెఁ గాఁబోలు. ఇంతమాత్రమున నీకేల యిట్టి యదరిపాటు? ఆరామచంద్రుని స్వభావగుణము లెఱింగియు నిట్టులన నీకు నోరెట్టులాడె? ఎట్టి పితృభక్తి! ఎట్టి భ్రాతృవాత్సల్యము ఎట్టికరుణ! ఆరామచంద్రుని దలఁచుకొన్న నామనస్సుప్పొంగుచున్నది ఆ రాముఁడొకఁడు ఈభరతుఁడొకఁడునా? పిచ్చిదాన! నాయందుఁ గల ప్రేమాతిశయము నీకిట్టిసందేహము కల్గించెనేమో కాని యాతని పట్టాభిషేకవార్త తలఁచుకొన్న నామనస్సానంద

నుచే బరవశమగుచున్నది. పోనీగాని, ఈపట్టాభిషేక వార్త యెవ్వరికిని దెలియదే. నీకుమాత్రమెట్లు తెలిసినది?

మంథర:— ఎవ్వరికిని దెలియదా? ఊరనున్న కైకకును, ఊరలేని భరతునికి దక్క నందఱకుఁ దెలిసియేయున్నది.

కైకే:— పట్టాభిషేక మెప్పుడంటివి?

మంథర:— ఇప్పుడే - ఇఁకఁ గొంత సేపటికి.

కైక:— నీ యెగతాళి చాలింపుము-ఇఁక నెన్ని దినములున్నది? నీ కెవరు చెప్పిరి?

మంథర:—ఎన్ని దినములా? ఇట్టి కార్యములకు వ్యవధానము కూడునా? భరతుఁడు వచ్చిననేమి విఘ్నములు పుట్టునో యని గదా యతని కెఱుఁగరాకుండ నేఁడే పట్టాభిషేక మొనర్పనీహృదయేశ్వరుఁడునిశ్చయించె. నీవు రాజపుత్త్రికవయ్యును - నీయొద్దఁగార్యదర్శన నైపుణ్యము లేమిఁజేసి ఇట్టి తంత్రమును మహారాజుగారు పన్నఁగలిగినారు నీవు స్వభావముచేత మంచిదానవు కావున, అందఱు నట్టివారే యని తలంచుచున్నావు. నీ కన్నులయెదుర నీ సవతికొమరుఁడు చక్రవర్తియై రాజ్యపాలనము చేయుచుండ నీవెట్లు చూడఁగలవు? కౌసల్య నిన్నింక నేల మన్నించు? రాజుగారి క్రూరాభిప్రాయము నెఱుఁగక నీకుఁ గడుఁ బ్రియుఁ డని యెన్నుకొనుచున్నావు. నీయందాతని కాదరణమే

యున్న యెడల నీకార్యమున నీతోడనేల యాలోచింపఁడు? కౌసల్యదాసి నాకీవార్త యిప్పుడే చెప్పినది. దాసీజనులు, పురజనులు నందఱునెఱింగినవార్త నీకెఱిఁగించుటయందు జేసి కేమి హానిగలదు? ఒక్కమాట యోజింపరాదా? ఈ శుభకార్యమున కింత త్వరయేల? భరతశత్రుఘ్నులు రామునకుఁ బ్రియములైన తమ్ములుకదా! వారులేకయే యీకార్యమును జరుపవలసిన పనియేమి?

ఈ ప్రకారము దురాలోచనములకుఁ బుట్టినిల్లయిన మంథర యనేకవిధముల బోధింపఁగా కైకకుఁ గొంతవడికి దాని మాటలు యథార్థముగాఁ దోఁచి ప్రక్కనుండి లేచి "చెలీ! నీమాటలలోని సత్యము నాకిప్పటికి వెల్లడియైనది. వృద్ధరాజు నన్ను మోసగించి, యీ కార్యము జరుపవలెనని తలఁచినాఁడనుట స్పష్టము. కాని దైవఘటన మన కనుకూలముగా నున్నందున, నెట్లో యీవార్త నీచెవినిబడినది. ఇఁకఁ గైకేయియొక్క సామర్థ్యమును జూడుము కౌసల్యకు దాసుఁడై భూపాలుఁడు నాకుమారునికి రాజ్యములేకుండఁజేయ నిశ్చయించెఁగాక! ఆకోర్కి యీడేఱునదికాదు. నేను రాముని నరణ్యము పాలుగావించి భరతుని-రాముఁడెక్కనున్న-సింహాసనమునఁ బ్రతిష్ఠించెదను, వృద్ధరాజు నన్ను సామాన్యవనితనుగాఁ దలంచె గాఁబోలు. తత్ఫలము నేఁడే యతఁ డనుభవింపఁ గలఁడు. నేనే యశ్వపతిమహారాజుగర్భమున నుదయిం

చిన దాననేని, ఈ సాయంసమయములోన కౌసల్యాపుత్త్రుని సకళత్రముగ నడవికి సాగించెదను." అని చెప్పి కైకతనలోఁ దాను గొంత యాలోచనము సల్పుచుండెను. మంథర తన ప్రయత్నము కొనసాగుటకు సంతసిల్లుచుండెఁగాని, సూర్యుఁ డుదయాద్రి నెక్కుసమయ మాసన్న మగుచున్నందువలనను పట్టాభిషేక మిఁకఁ గొన్నిగడియలలోనే జరుగవలసి యున్నందునను, దశరథుఁడు కైక సౌధమునకువచ్చు చిహ్నములేమియు లేనందునను 'తనదేవి యీప్రతిజ్ఞ నెల్లు నెఱవేర్పఁగలుగునా?" యని సంశయించుచుండెను. ఇంతలోఁ బ్రతీహారుఁ డొకఁడువచ్చి వికసితముఖముతో 'మహారాజుగారు విజయము చేసియున్నారు. దేవిగారితో విన్నవింపు' మని మంథరతోఁ జెప్పెను. ఈమాట లోపలనుండి వినుచున్న కైక, తన పగఁ దీర్చుకొనుటకును దనసంకల్ప మీడేర్చుకొనుటకును సమయము మొదవెనని సంతోషించి, తనమేననున్న యాభరణముల నెల్లఁదీసివైచి, యొక మలినవసనమును దాల్చి రూపము ధరించిన శోకరసము చెన్నునఁ గన్నుల బాష్పములు వెడల నిట్టూర్పులు పుచ్చుచు, లోపలి సౌధమ్ములో నొకమూల నేలమీఁద నొఱగి పరుండియుండెను.

తృతీయాధ్యాయము

దశరథుఁ డంతఃపురములోనికి బ్రవేశించెను. ఎప్పుడు నెదుర్కొని హృదయేశ్వరుని లోపలి సౌధమునకుఁ గొనిపోవు కైకేయి యెదురుగా రాలేదు. పరిచారికలును దుఃఖార్ణవ నిమగ్నలవలెఁ జూపట్టుచుండిరి. దశరథుఁడు, మంథర కైకకాంతరంగికురాలైన పరిచారికయని యెఱిఁగినవాఁడు గావున, మంథరనుగూర్చి ప్రశ్నించెను. 'ఏమికారణమో తెలియదు. దేవిగారు నిన్నటినుండియు నిర్లి ఖిన్నురాలై యున్నవారు' అని మంథర ప్రత్యుత్తర మిచ్చెను. ఇట్టి కోపసమయము లప్పుడప్పుడు కైకయెడఁ గలుగుచుండుట యెఱిఁగినవాఁడు గావున దశరథుఁడు దేవియొక్క కినుకఁగూర్చి విశేషము శంకింపక లోపలి సౌధములోని కెప్పటివలెఁబోయి కేకయాత్మజను లేపి "ప్రేయసీ! నీవేల యిట్లు దుఃఖార్తవై యున్నావు? నీ కెవ్వరెగ్గాచరించిరి? సంతోషసమయమున నెవ్వరివలన నీకీయెడరు వాటిల్లె? అట్టివాఁడు సురాసుర గంధర్వులలో నెవ్వఁడైననుసరే వాని శిక్షించెదను లేక, నీ వెద్దియేనియుఁగోర నే నొసఁగనైతినా? అధరమ్ము బీటలువాఱ నేల యేడ్చెదవు? కన్నీరు కాల్వలుకట్ట నేల దుఃఖించెదవు? స్వర్గమర్త్య పాతాళములయందు దుర్లభమైన యెట్టిపదార్థము గోరితివో నా కెఱిఁగింపుము అట్టిదేని దెచ్చి నీకు సమర్పించెదను. నా ప్రాణములు నీ యధీనములు. నన్నాజ్ఞాపింపుము" అని పెక్కు తెఱంగుల వేఁడుకొనెను.

కుటిలస్వభావురాలగు నా కైకయుఁ దన మేలిముసుంగుఁ దొలంగఁద్రోసి యా నృపోత్తముని ముఖమునందు దృష్టినిడి 'నృపోత్తమా! నీవు ధర్మవిధుఁడవు. ఆడినమాటఁ దప్పవుగదా' యని మరల నతనిఁ బ్రశ్నించెను. ఇట్టి ప్రశ్న ప్రతివచనములు మున్నెన్నిపర్యాయములో గలిగినవి గావున దశరథుఁడు, ఇంచుకేనియు యోజింపక "దేవీ! ఇదిగో! నీకోర్కె నీడేర్చుటకు సిద్ధముగా నున్నాఁడను. ఇందుకుఁ దప్పితినేని భూమ్యాకాశములు నన్ను శిక్షించుఁగాక" యని చెప్పి 'నీవు వలయునన్న శ్రీరామచంద్రుని మీఁదనే ప్రమాణముగావించెద' నని కైకయందలి ప్రేమచేత నట్లే గావించెను. దశరథుఁడు సత్యపాశబద్ధుఁడనియు, సత్యమతిక్రమింపఁడనియు, నెఱిఁగినది కావునఁ గైకేయి తన కోర్కె యీడేర్చుటకు నుల్లసిల్లి దశరథుని వంకఁ జూచి "దేవా! మన పూర్వవృత్తమును గొంత సంస్మరింపఁ జేయ నాకు నవసర మొదవినది. తొల్లి శంబరాసుర సంగ్రామమందు, ఇంద్రుఁడు సహాయము కోరినప్పుడు మీరు స్వర్గమునకు నన్నుఁ బిలుచుకొనిపోయినది స్మరించుకొనుఁడు. అప్పుడు రాక్షసులతోడఁ జేసిన యుద్ధమున మీరు రథముమీఁద మూర్ఛిల్లిపడఁగా నేను రథమును దూరముగాఁ దోలికొనిపోయి మీ ప్రాణములు కాపాడినందుకు సంతసిల్లి మీరు రెండు వరములు కోరుకొమ్మంటిరి. అప్పుడు నేను ఆవరములు మీ యొద్దనేయుండనిండనియు వలయునప్పుడు కోరుకొనెదననియుఁ జెప్పి యొప్పించితిని. ఆ రెండువరములును నేఁడు మిమ్ముఁ గోరఁ దరుణమొదవినది" అని హెచ్చరించెను.

దశరథుడు:—చక్కఁగా జ్ఞప్తికి దెచ్చితివి, ప్రాణేశ్వరీ! అప్పుడట్లు నా ప్రాణము కాపాడిన నీవు చేసియుంచిన ఋణము నీఁగఁగలను? అఘోర సంగ్రామమును స్మరించుకొనిన, నాకు నిప్పటికి సంభ్రమము గలుగుచున్నది. ఐనా, ఆ సంగతి యిప్పుడు జ్ఞప్తి చేయవలసిన యవసరమేమి? అట్టి సంబంధము లేకున్న మాత్రము నేను నీకోర్కెలు సఫలము గావింపనా? పలికినను ని నేఁడు విశ్వసింపకున్నావా? ఇవిగో, సూర్యచంద్రులు సాక్షిగా నీ రెండు వరములును, ఒసఁగినాఁడను.

దశరథుని మాటలకు మిక్కిలి యుప్పొంగి కైక తన రెండు వరములును, మూఁడుమాటలలోఁ జెప్పివేసెను. శ్రీరాముని పట్టాభిషేకమును మాన్పి యా వస్తువులతో భరతుని యౌవరాజ్యమున కభిషిక్తునిఁ జేయుట యొకటి. శ్రీరాముఁడు పదునాలుగేండ్లు దండకారణ్యమునందుఁ దాపసుఁడై చరించుట మఱియొకటి.

అక్కటా! అప్పుడు దశరథుని చిత్తవృత్తి యేమయ్యెనని చెప్పవలయును? ఆయనబుద్ధి యేయే యోచనను విడనాడిపోయెను. 'నాకేమి దుస్స్వప్న మగుచున్నదా? కాక వాస్తవముగా నేను కైకగృహమునందున్నానా', యని కొంతతడవు యోచించెను. ప్రక్కల నెవ్వరును లేరు. కైక యొక్కతియె మాత్ర మెదుట నున్నది తానున్నది కైకయొక్క మేడయే. సూర్యోదయము కావచ్చుచుండెను. దశరథునకు యాథార్థ్యము స్ఫురించెను, రాముఁడు రాజైనఁ దనకుమారునకుఁ గీడు వాటిల్లునని కైక యీవరములు కోరుకొనినది, "హతోస్మి" యని దశరథుఁడు

మూర్ఛిల్లెను. తెప్పిఱిల్లెను, 'ఇది యథార్థముగా నుండునా? కాక కైక నా మనోదార్ఢ్యమును బరీక్షించుటకై యిట్లొన రించుచున్నదా?, యనుకొని కైక మోమువంకఁ జూచెను. అక్కడ చిఱునగవుగాని కరుణగాని కనంబడలేదు, క్రౌర్యము తాండవమాడుచుండెను "ద్రోహీ" యనిదశరథుఁడు మరల మూర్ఛిల్లెను.

దశరథుఁడు:—కైకా! రాఘవుఁడు నీకేమి యొగ్గొనరించె? నిన్నుఁ దన తల్లికన్న యెక్కువగాఁ జూచుకొనుచుండునని నీవే చెప్పితివే. నేఁడు నీకేల యిట్టి బుద్ధికలిగె? రఘుకులా లంకారుని రామచంద్రుని బాసి నే జీవింపఁగలనా?

కైక:—రాజా! సత్యసంధుఁడవు గమ్ము. ఇక్ష్వాకువంశమున జనించి చక్రవర్తివైన నీవే సత్యోల్లంఘనము సేసెదవేని లోకమెట్లు నిల్చు?

దశరథుఁడు:—నీవు చేయుపనియొక్క పరిణామమును నీవు చూడనేరకున్నదానవు. రాముఁడడవులకుఁ బోయెనేని నా ప్రాణములు నిలువఁజాలవు. నా వెంటనే కౌసల్యయు సుమిత్రయును క్రుంగుదురు. కల్లలాఁడీ! ఇక్ష్వాకుకుల మంతయు నీవలన నిర్మూలముగానున్నయది. నీకు నేఁడేల యిట్టి దుర్బుద్ధిపుట్టె? ఎవ్వరు బోధించిరి? ఆ రామచంద్రు నెడ నీకుఁగల ప్రేమాతిశయమంతయు నేఁడేమైపోయినది? అయ్యో! సుకుమారియైన జనకజాత్మజ యీదుఃఖము నెట్లు భరింపఁగలదు? వృద్ధదశయందు రాజ్యభారము రామ చంద్రునిపైఁ బెట్టి కొడుకులఁ గోడండ్రంజూచుకొని సంతో

పింపలయునని యున్న నా తలంపులన్నియు నేలపాలుగా నీకీబుద్ధి యెవ్వారుగఱపిరి? నేను కౌసల్య మొగ మెట్లుచూడఁగలను? రాము నరణ్యమునకు నేల పంపితివని వసిష్ఠాదు లడిగిరేని నేనేమి చెప్పఁదును? అక్కటా! ఎన్నితపములో చేసి. ఎందఱు వేల్పులకో మ్రొక్కి, ఎంతకష్టమోపడి కనఁ గొన్న కుమారుఁడే, సుకుమారుఁడే! ఆ రామచంద్రు నరణ్యములపాలుగావించుచున్నావా? 'వినాశకాలే విపరీత బుద్ధి' యనుట నిశ్చయమైనది. నేనీవార్త రామున కెట్లు తెలుపుదును? పరిపూర్ణచంద్రబింబమువలె మనోహరమైన ముద్దుమొగముతో వచ్చి నాప్రక్కనిలిచి 'తండ్రీ! యేల నన్నుఁ బిలిపించితిరి?' అని రామచంద్రుఁడడిగెనేని నేనేమి చెప్పఁదును? ఆహా! నాహృదయము బ్రద్దలగుచున్నది? నీవేమి చేయుమన్నఁ జేసెదను. కౌశల్యను విడువుమంటివా? ఇదిగో! సిద్ధముగా నున్నాను. సుమిత్రను విడువుమంటివా? విడుచుచున్నాను రాజ్యము – భోగము – అన్నియు విడుచుటకు సిద్ధముగానున్నాను. మా రాఘవుని మాత్రము—

కైక:—దేవా! ధర్మహీనులయిన వాక్కులతో నేమిప్రయోజనము? పూర్వము స్వార్థత్యాగపరులైన రాజులు నీవలెనే ప్రవర్తించిరా? అలర్కుఁడను రాజొక బ్రాహ్మణుఁడు కోరినఁ దనకన్నులే తీసియియ్యలేదా? శిబిచక్రవర్తి స్వమాంసమునుగోసి పక్షిమాత్రమున కొసంగలేదా? నీవు కౌసల్యకు దాసుఁడవై యామెకోపమునకు భయపడి

ధర్మమునే యతిక్రమింపఁ దలఁచుచున్నవాఁడవు. ఇట్టి వాఁడవు వరముల నేల యిచ్చితివి? నీవలనఁ బూర్వరాజ చరిత్రమంతయుఁ గలుషీభూతమైనది. సర్వధర్మములలోను సత్యమెక్కువయని శాస్త్రములు ఘోషించుచుండఁగా, నీవేల యిట్లు భ్రాంతుఁడవగుచున్నావు?

దశరథునకు నేమియుఁ దోఁపలేదు. మాటలాడలేదు. ఆయనమనస్సులో నేమితలంపు లుప్పతిల్లుచున్నవో యెవరు చెప్పఁగలరు? 'సత్యమతిక్రమింతునా? రాముని వదలుదునా?' యని కొంతవడి చింతించెను. రామచంద్రుని మనోహరాకార మాయన మనోనేత్రమునకు విడువక కన్పట్టుచుండెను. 'రామచంద్రుని విడనాడనే'రనని దశరథుఁడు దృఢవాక్యముతోఁ జెప్పి మరల మూర్ఛిల్లెను. కొంతవడికి మరలఁ దెప్పిఱిల్లి చూచు సంతకుఁ బార్శ్వమునఁ గైక శైత్యోపచారములు సేయుచుండెను. దశరథుఁడు కైకవంకఁ జూచెను. మొగమునఁ గ్రౌర్యమే కనఁబడుచుండెను. పూర్వము మనోహరమై సకల తాపముల మాపఁజాలిన కైకనెమ్మోముఁ జూడఁజాల. నన్నుఁ బ్రక్కగదికిఁ దీసికొనిపోవుఁడు. ఈసంభారములతో రాముఁడే నాకుత్తరక్రియలు జరుపుఁగావుత' మని దశరథుఁడు దుఃఖము నాఁపజాలక బోరున నేడ్చెను. కైకమనస్సు కరఁగలేదు. 'నీవుగాని భరతుఁడుగాని నాకుఁ దిలోదకము లియ్యరాదు. నాయొడలు స్పృశింపరాదు' అని కైకతోఁ గడపలుక పల్కి దశరథుఁడు మరలఁ గన్నులు మూసికొనెను.

చతుర్థాధ్యాయము

భగవంతుఁడగు సూర్యుఁ డుదయశిఖరి నధిరోహించి తన కిరణములచేత నంధకారమును బటాపంచలు సేయుచుండెను. శకుంతసంతానములు కలకలారావములు చేయుచుఁ జెట్లనుండి యాకసమున కెగురుచుండెను. పురవీథులలోఁ బ్రజాసంచారము వెలయసాగెను. దశరథునకుఁ గొంత స్మృతి గలిగెను. కైకేయి యెదుటనేయున్నది.

"రాజా! ఏలయీయాలస్యము! 'ధర్మస్య త్వరితాగతి' యనుట యాకర్ణింపవా! శ్రీరాముని బిల్వఁబంపి వనమునకుఁ బంపు జతనమ్ము తత్క్షణముగావింపుము. భరతునకు రాజ్యాభిషేకము గావింపుము. నేను నా పట్టు విడుచుదానఁగాను."

సూర్యోదయమైనది. ప్రతిగృహమును శృంగారకలితమై యున్నది. ఎల్లవీథులును రాజవీథులైనవి. ఇక రాజవీథి స్వర్గరాజధానివలెనే యున్నది. భటవర్గము లెల్లకడల నాయుధపాణులై బారులు దీరియుండిరి. ఎక్కడను గదళీస్తంభములే. ఎక్కడను సువాసనలే. మంగళవాద్యములు విరామము లేక మ్రోఁగుచున్నవి. బ్రాహ్మణులును, పురంధ్రీజనములును, ఇతరులును గుంపులుగూడి లగ్నమునకు నిరీక్షించుచుండిరి.

ఇప్పుడు వసిష్ఠుఁడు పట్టాభిషేక సంభారములు గొని శిష్యులతోడ మహారాజదర్శనము సేయవచ్చెను. సర్వవస్తువులును సంసిద్ధములైయున్నవి, గంగాదినదీజలములతో నింపఁబడిన స్వర్ణకలశములు, ఛత్రచామరములు; రథగజతురగ

గాదులు, లాజలు, దర్భలు నన్నియు సిద్ధముగానున్నవి. వసిష్ఠుఁడు తనరాక చక్రవర్తికిఁ దెలుప సుమంత్రుని బంపెను. ఇతఁడు రాజునొద్ద రథచోదకుఁడు, వృద్ధుఁడును, దశరథునకు మిక్కిలి నమ్మకముగలవాఁడును గావున నంతఃపురములోనికి బోఁగలఁడు. దశరథుఁడు కైకేయీగృహమునందుండుట తెలిసికొని యక్కడకుఁబోయి తెనినిదర్శించెను. తేఁడుకూర్కుయుండెను. "రాజుగారు పట్టాభిషేక మహోత్సవవిధానమును గూర్చి రేయెల్లఁజింతించియున్న కారణమున నిప్పటికిని నిద్రపోవుచున్నారు. నీవుపోయి రామచంద్రుని నిక్కడకుఁ దోడ్కొని రమ్ము. ఆవల సర్వము నాయిత్తపఱుపవచ్చును" అని కైకేయి చెప్పెను. ఈమాటలకు దశరథుఁ డల్లనమేల్కొని రామచంద్రునిఁ దోడ్కొనిరమ్మనియె. సుమంత్రుండు పోవునంతకు రామచంద్రుఁడు మేల్కొంచి కాల్యకరణీయములుదీర్చి తన యంతఃపురములోఁ గనకపర్యంకమునఁగూరుచుండియుండెను. సీతాదేవి ప్రక్కఁజామరము వీచుచుండెను. దంపతుల ముఖములసంతోష సంభ్రమములు పెనఁగొనుచుండెను. ప్రకృతి సుకుమారులై జగన్మోహనవిగ్రహులైన యీ దంపతుల మోముల నాటుకొనియున్న నాఁటి యుల్లాసము చూచి తీరవలయుఁగాని వ్రాసితీరదు. సుమంత్రుఁడు తండ్రి యాజ్ఞ నివేదించెను. "ఇదిగో! వచ్చుచున్నాఁడను. దేవీ! నీ విక్కడనే యుండుము" అని సీతతోఁజెప్పి రాముఁడు కక్ష్యాంతరములు వెడలివచ్చి యుచితవేషమునాధరించి కైకేయిసౌధమునన్న తండ్రికడకుఁ బోయెను. దశరథుఁడు పరుండియుండెను. రాత్రి

నుండియు నిద్రలేవలేదా? కాదు. నూత్నతిలకముతోఁగూడిన యతని ముఖమును, దివ్యవస్త్రములు, దివ్యాభరణము లన్నియును నాయన ప్రాతఃకాలకరణీయములు దీర్చియున్న సంగతిఁ బ్రకటీకరించుచుండెను. ప్రతీహారుఁడు రాముఁడు వచ్చుచున్న సంగతి నివేదించెను. రాముఁడు ప్రవేశించెను. దశరథునిఁ డొక్కపరి కన్నెత్తిచూచెను. తలవంచుకొనెను. దశరథుని కన్నులనుండి బాష్పములు కాల్వలుకట్టఁగాఱుచుండెను నన్నెల హెచ్చరించుకొనఁడనుకొనుచు రాముఁడు నమస్కరించెను. దశరథుఁడు గ్రుచ్చికౌఁగిలించుకొనలేదు. శిరము మూర్కొనలేదు. ఆశీర్వచనముగావింపలేదు. మొగమువంకఁజూడలేదు. రామునకు నేమియుఁ దోఁపలేదు. భయకంపితుఁడయ్యెను. ‘నేనేమి ధర్మ మతిక్రమించితినా? నా యెడఁ దండ్రికీ కుపితభావమేల? ఈదైన్యమేల?’ యని పెక్కువిధముల యోజించెను. కైకేయికి నమస్కరించెను. ‘చిరంజీవ సుఖీభవ’ యని యామె యాశీర్వదించెను. దశరథుడు కన్నెత్తి కైకవంకఁజూచి, మరలఁ దలవంచుకొనెను. ఈలోఁగైక రామునిఁగూర్చి ‘కుమారకా! నీతండ్రి మోహపాశబద్ధుఁడై నిన్ను ధర్మమందు నియోగింపఁ జాలకున్నవాఁడు: నీవుపితృవాక్యపరిపాలనమునందు బద్ధదీక్షుఁడ వయ్యెదవేని, నీ తండ్రి నాకుఁగావించిన వాగ్దానమ్ము నిప్పుడ చెప్పెదను’ అనిచెప్పి తాను మున్ను కోరిన వరములును నవి దశరథుడు నేఁడిచ్చిన సంగతియు రామునకుఁ దెలియఁబఱిచెను. రాముఁడు క్షణమాత్రము యోజించి తండ్రి కభిముఖుఁడై “నృపోత్తమా! ఈపాటిపనికి నింత చింతిల్ల నేల? మీకోర్కె నెఱ

వేర్పుటకు నడవులకుఁబోవుటకుగాదు. అగ్నిఁ జుకుమన్న నుఱికెదను. విషము ద్రావుమన్నఁ ద్రావెదను. తండ్రియాజ్ఞ యొనరించుటకన్నఁ గొడుకునకు వేఱు శ్రేయస్సుకలదా? అందును, ఇది మీయాజ్ఞయగుటమాత్రమేగాక మాతల్లియైన కైకకు నభీష్టమైన విషయముగానున్నది. ఇట్టి ధర్మాచరణ సమయమును వేఱొక్కటిదొరకునా? ఇక్ష్వాకువంశమునఁ బుట్టి ధర్మవిశ్రేష్ఠుఁడవని పేరువడసిన నీకుఁ గుమారుఁడనై రాజవంశజుఁడనైన నేనే రాజ్యలోభమున ధర్మ మతిక్రమింతునేని, లోకమున ధర్మముపాటించువారెవ్వరు? మీరు మా తల్లికిచ్చిన వరముల నన్యథాకరింపక నాకుఁ గానలకుఁబోవుట కనుజ్ఞనీయవలయు, భరతుని రాజ్యాభిషేకమునకు నా తమ్ములును దక్కినవారలు నందఱు నిక్కడనే యుందురు. కావున మీరీ కార్యమును వారలతో నెఱవేర్చుకొనవచ్చును." అని విన్నవించెను. దశరథుఁడు పలుకలేదు. రాముఁడు చెప్పిన మాటలాయన గ్రహించెనో లేదో చెప్పుటకు వీలులేదుగాని యాయనదృష్టిమాత్రము రామచంద్రుని ముఖమండలము నందే నెలకొని మరలి రాకుండెను.

అంతఃపురమునఁబొటిల్లిన యీవృత్తాంత మెట్లో కాని క్షణకాలములోఁ బురములో నెల్లఁ బ్రకటమయ్యెను. జనులు గుంపులుకూడి యీయన్యాయ్య మొక్కరితో నొక్కరు చెప్పుకొనసాగిరి. ఇది నిక్కముగానుండునా? కైకయింత క్రూరపుఁగార్యముచేసినదా?' యని కొంత తడవెవ్వరును నమ్మరైరి. కాని, కైకయంతఃపురములోని యలజడినిబట్టియు,

దాసీజనుల రాకపోకలనుబట్టియుఁ బట్టాభిషేకమున కేదో యొక్క యనర్థము పొసగినదని యెల్లరును నిశ్చయించుకొనిరి. మంగళవాద్యములు మ్రోఁగుచునేయున్నవి. ధ్వజపతాకాదులతోడఁగూడి పట్టణమనిర్వాచ్యసౌభాగ్య సంపన్నమైయున్నది. 9 గంటలు, 10 గంటలు-వాద్యములమ్రోఁత నిలిచినది. పట్టపుటేనుఁగు కళ్యాణమంటపము నొద్దనుండి మరలిపోవుచున్నది. ఇప్పుడు పౌరుల మనస్సులోనున్న సంశయలేశముగూడఁ దొలఁగిపోయి పట్టాభిషేక ప్రయత్నము భగ్నమైనసంగతి స్పష్టమైనది. కైకేయీ దుశ్చరిత్రమగ్నిహోత్రమువలె నెల్లచోటుల నల్లుకొనియె. పట్టణమెల్ల నల్లకల్లోలమయ్యెను. ఎక్కడఁజూచినను జనులు దుఃఖపరవశులై కైకయాత్మజను దూషించుచుండిరి. కొందఱు 'భరతునభిషేకమునకు నివియేల'యని ధ్వజపతాకాదులను బీఁకివైచుచుండిరి. మఱికొంద ఱేమియుదోఁపక పిచ్చివాండ్రవలెఁ దిరుగుచుండిరి. ఈసమయమునఁ గైక యంతఃపురము చుట్టును గ్రూరోద్దేశముతోఁ జుట్టుకొనియున్న జనుల సంఖ్యకు లెక్కయేలేదు. మాతృదేవుఁడైన రామచంద్రుని కప్రియమని కావింపరైరిగాని, లేకున్న నాఁటి యుద్రేకమున గైకేయీ సౌధ ముత్పాటితము, దగ్ధమును గాకుండెనా?

"రామచంద్రునిఁ జూడవలయు, రామచంద్రునిఁజూడవలయు"నను శబ్దములమ్రోఁత మిన్ను ముట్టెను. రాముఁడు కౌసల్యాదేవియొక్క సౌధమునఁ దల్లి కీవార్త విన్నవించుచుండెను. అక్కటా! చిరకాలము కొడుకులులేక ఎన్నినోములో

నోఁచి ఎన్ని వ్రతములో యాచరించి, ఎన్ని కష్టములో పడి కనుఁగొన్న కుమారుఁడే! కౌసల్య వానివనవాసమున కెట్లు సమ్మతించును? సమ్మతి పకున్న విధి యేమి? నాఁటిదినము కౌసల్యకుఁగలిగిన దుఃఖము లోకములో నేతల్లికి నెన్నఁడును గల్గియుండదు. తన పుత్త్రుఁడు పదునాలు గేఁడులు ఘోరారణ్యముల పాలగుటకు నేమి యధర్మమొనరించె? తండ్రి కక్రియము చేసెనా? తుదకుఁగైకకైనఁజేసెనా? మొదలంట నఱకఁబడినఁ కదళివలెఁ గౌసల్య నేలఁగూలి మూర్ఛిల్లెను.

ఈ తల్లి గొడుకులను నటుపిదప భార్యాభర్తలకును జరిగిన సంభాషణములు వ్రాయుటకు మాలేఖిని విషాదముచేఁ బరవశమగుచున్నది. ఎంతచెప్పినను బెడచెవినిఁబెట్టి భార్యకు భర్తననుసరించుటయే ధర్మమని సీతాదేవి వనవాసమునకుఁ దన్నుఁదోడుకొనిపొమ్మని రాముని నిర్బంధించెను. అన్న ననుసరించుటకన్నఁ బరమధర్మములేదని లక్ష్మణుఁడు రామునకన్న నరణ్యమునకు ముందడుగు పెట్టుచుండెను. రాముఁడనేకవిధములఁ జెప్పిజూచి విఫలుఁడై యెట్టకేలకు సీతాలక్ష్మణులు తన్ననుగమించుట కనుమతించెను. వీరు మువ్వురును కైకేయీ సౌధమునకుఁబోయి యాదినమే తల్లులవలనను, వసిష్ఠాది పురోహితులవలనను, దశరథునివలనను, విప్రులవలనను సెలవు గైకొని నారచీరలుధరించి, దండకాటవికిఁ బ్రయాణమైరి. అతి సుకుమారులై రాజ్యసింహాసనమునకు యోగ్యులైన చిన్నికుమారులు రామలక్ష్మణులును, అగర్భశ్రీనిధియై సర్వాంగ సుందరియైన జానకీదేవియు సర్వాభరణ

ములు తీసివైచి నారచీరలు ధరించి, అరణ్యాగమనోన్ముఖులై, నిలిచిన సమయమునఁ బౌరుల మానసములే వ్రీలి నీరై పోయెను. ఇఁక వారివలన నెల్లసౌఖ్యముల ననుభవింపవలయు నని వారి తోడిదే లోకమని తలఁచియున్న వృద్ధరాజును, కౌసల్యాసుమిత్రలు నేమైరో యెవ్వరు చెప్పఁగలరు? కులపాంసనీ, కైకా! ఏమి నీక్రౌర్యము! సహజసౌమ్యుఁడైన మా రాఘవుఁడు నిన్ను దూషింపకున్న మానెఁగాని, ఈ దుష్కార్యమువలన నీవేలాభ మనుభవించితివి? రావణవధ వలనఁ దాపసులకెల్ల మేలుగావించితినందువా? అందు నీ ప్రభావమేమున్నది? అది రామలక్ష్మణుల బాహుబలము వలనఁ జేకూరిన జయముగాక, యాయడవులలో నిడుమల పాలై యా వీరు లడలినదియెల్ల నీ కుటిలవర్తనమువలనఁ గాదే? అతిలోక ప్రభావసంపన్నులై విఘ్నములనెల్లఁ బాఱఁ దోలి, వారు మరలఁ బురమునకు వచ్చిరిగాక; రాకున్న నీ కెట్టి యపకీర్తి ఘటిల్లియుండు! లోభమా! నీశక్తి యప్రతిద్వంద్వముగదా! కావుననే పెద్దలు 'లోభస్సర్వగుణాన్ హంతి' యని వ్యవహరించి నిన్నుఁ జూచి దూరముగాఁ దొలంగిపోవుట!

పంచమాధ్యాయము

భరతుండు రాజగృహపురమ్మునఁ దన మేనమామ యింట సుఖమ్ముగా నుండెను. ఈ పట్టణమునే ప్రస్తుతము "రాజఘుర్" అని యందురు ఇది యయోధ్యకు ౨౦౦ మైళ్ళ దూరమున నున్నది. ఇక్కడఁ దన మేనమామయింట భరతుఁడును, శత్రుఘ్నుఁడును నయోధ్యలో జరుగుచున్న యద్భుతోదంతముల నేమియు నెఱుఁగక సుఖముగాఁ గాలక్షేపము సేయుచుండిరి దశరథుఁడు రాముని యౌవరాజ్యాభిషేకము సేయ నిశ్చయించినదిగాని, కైకవలన విఘ్నమాచరింపబఁడినదిగాని, రామలక్ష్మణులు సీతతోఁగూడి యరణ్యామునకుఁ బోయినదిగాని, వృద్ధరాజు రామవియోగాగ్ని తప్తుఁడై లోకాంతర గతుఁడైనదిగాని పాపము! ఏమియు నెఱుఁగరు. వారెప్పటివలె నుద్యానాది వనవిహారముల యందును, బురదర్శన మందును గాలమ్ము గడుపుచుండిరి. భరతునకు మాత్రము మనస్సునఁ గొంత వ్యాకులత తోఁచుచుండెను, సకలసంతోషసమృద్ధిగల్గిన ప్రభుమందిర మందుండియుఁ గొన్ని దుశ్శకునములును గొన్ని దుస్స్వప్నములును కాంచి వానికిఁగారణ మూరయనేరక భరతుఁడువిహ్వలుఁడై తనకో, తన యన్నకో, తన తల్లులకో, తన తండ్రికో, యెవరికో కీడు మూఁడియుండునా యని సంశయించుచుండెను. ఇట్లుండ నొక్కనాఁ డయోధ్యనుండి కొందఱు చారులు చనుదెంచియున్నారని ప్రతీహారుఁడొక్కఁడువచ్చి భరతునకు

దెలిపెను. "ఏమో యవసరమైన కార్యము గలిగి వసిష్ఠాదులును, మంత్రులును మిమ్ముఁ దోడ్కొనిరమ్మనిరి' అని చెప్పి చారులు విరమించిరి. భరతుఁ డెన్నివిధములో యడిగి చూచెను గాని వారి ముఖదర్శనమువలనఁగాని, వారి ప్రత్యుత్తరముల వలనఁగాని యతఁ డున్నచొప్పు గ్రహింపఁ జాలకుండెను. దశరథుని మృతివార్త గాని, పట్టాభిషేక భంగవార్త గాని యేమియుఁ దెలుపరాదని మంత్రు లాజ్ఞాపించినందున, చారులు మితాక్షరముగా నుత్తరముచెప్పి భరతునకు నే వికల్పమును దోఁపనీయరైరి. భరతశత్రుఘ్నులు తమ మేనమామవలన సెలవుగైకొని పయనమై యేడు రాత్రులలో నయోధ్యాపురికి వచ్చి చేరిరి. నిత్యకల్యాణము పచ్చతోరణమై యెల్లప్పుడు కలకలలాడుచుండు పట్టణ మరణ్యప్రాయమైయుండెను. భూసురుల వేద ఘోషములుగాని, క్షత్రియుల లీలావిహారములుగాని, వణిక్కుల క్రయ విక్రయమ్ములుగాని యేమియును లేక పట్టణ మంతశోకమును వెల్లారించుచుండెను. రాజమార్గము లమంగళము లనలంకృతములుగా నుండెను. ఇండ్లు పాడిండ్లవలెనే యలంకారములు లేక, ముగ్గులు లేక, తోరణములు లేక శృంగాటకములు నర నారీ విహారశూన్యములై యుండుటనుచూచి, భరతుఁడు రాజ్యమున కేదోయొక్క గొప్పవిపత్తు వాటిల్లియుండవలయునని నిశ్చయించుకొనెను. ఆతఁడు తనరథము డిగ్గి తొల్దొల్త దశరథుఁడుండు ప్రాసాదమునకుఁ బోయెను. అక్కడఁ దన తండ్రి లేమి నాయన తనతల్లి మేడలో నుండనోపునని క్షిప్రగతి భరతుఁడు కైకేయి సౌధమునకుఁ బోయెను.

ఎప్పుడు నవ్వుమోములతో వినమ్రలై యెదుర్కొను పరిచారికలు విన్నఁదనముతోఁపు మొగములతో మూలకొక రుగా నుండిరి పంజరములోని చిలుకలును గోరువంకలును గొన్ని దినములుగా మేఁతలేనివానివలె దిగులుపడి యుండెను. మిద్దె మెట్లెక్కిపోవుటలో గవాక్షమునుండి కన్పట్టు కైకేయి శయనగృహము శూన్యపర్యంకమై ప్రభచెడి యుండెను. భరతునకు యథార్థము స్ఫురించెను. 'నేను బోవునప్పటికిఁ జక్కని యారోగ్యమున నుండెనే తండ్రికి నింతలో నేమి వ్యాధి ఘటిల్లె?'నని తలంచుకొనుచు భరతుఁడు నగరిలోనికి వచ్చెను. కైక కనకాసనమ్ముపైఁ గూరుచుండి యుండెను. ప్రక్కనే మంథర యుండెను. తన తల్లిమొగము చూడఁ గానే, సత్యము నిశ్శంకముగా భరతుని మనమ్మునకు, దోఁచిఁ పోయెను. 'తండ్రీ!' యని భరతుఁడు మూర్ఛిల్లెను. మరల నప్పుడే శ్మృతిగల్గి 'మాతండ్రి యిట్లాకస్మికముగ మరణింప నేమైయుండెనో', యని కైకేయినిఁ బ్రశ్నించెను. కైక యేమి చెప్పఁగలదు? తన కొడుకునకు రాజ్యప్రాప్తి గోరెఁగాని యుత్తరుణి పెనిమిటిమరణమ్ము గోరెనా? దుఃఖగద్గదమైన స్వరముతో 'నాయనా! తండ్రిలేని వాఁడవైతివి. మీ నాయన స్వర్గస్థుఁడయ్యె'నని చెప్పి పట్టరాని మోహమునఁ గొంతతడవు పలవించి మరల నింతలోఁదన పుత్త్రునకుఁ గలుగ నున్న యభ్యుదయముఁ దలంచుకొని శోకమును గడకొత్తి భరతునితో "నాయనా! నీవిట్లు దుఃఖపడి యేమిప్రయో జనము? విధికృతము లెట్లో యట్లు జరుగవలయుఁగదా!

మీతండ్రి యజ్ఞశీలుఁడు ధర్మైకతత్పరుఁడు. అనఘుఁడు. ఆదిరాజుల వర్తనమువంటి వర్తనము గలవాఁడు. ఆయనను గూర్చి చింతింపనేల? పెక్కేండ్లు రాజ్యముచేసి సుఖముల నెల్ల ననుభవించి కోర్కెలెల్లఁ దీర్చుకొని మీరెల్ల సుఖులై యుండఁగనే తుచ్ఛమై నశ్వరమైన యీ మనుష్యదేహమును వర్జించి దివ్యలోకమునకుఁ బోయినవాఁడు. అపరిహార్యమగు నీయర్థమంచు విషాదమేల? 'జాతస్య మరణంధ్రువః' మ్మను మాట పెద్దలవలన వినుచుండలేదా? సకలశాస్త్రపారంగతుఁడవై సాధుసేవనము సల్పిన నీవే యిట్లు మోహసముద్రమున మునింగెదవేని నిన్నుఁ దేర్చువారెవరు? కావున నీదైన్యమును వదలి కానున్న కార్యముల నెఱవేర్చికొనుము. ఇదిగో! వసిష్ఠాది పురోహితులును, సకలసామంతరాజులును, ఎల్లరును నీ రాకకై వేచియున్నారు. దైవవశమున నీ కప్రయత్నముగా లభ్యమైన సింహాసనమునెక్కి నిష్కంటకమైన యీరాజ్యమును చిరంజీవివై పాలింపుము" అని చెప్పెను.

భరతున కీమాటల కర్థముతోఁపలేదు. రామచంద్రుఁడేమయ్యెను? రాజ్యము తనకురానేల? రామచంద్రునెడఁ బుత్త్రివాత్సల్యముగల తనతల్లి యేల యిట్లు చెప్పుచున్నది? భరతుని చిత్తము గాలిలోని దీపమువలె సంచలించెను. తనువు వడఁకఁజొచ్చెను. నోటఁదడియాఱుచుండఁ దల్లీ! రామచంద్రుఁడెక్కడకు బోయినాఁడు? మాతండ్రి దశరథుఁ డేమైయుండి చనిపోయెను? నీమాటలు నాభావమును గలఁచుచున్నవి. నా కున్నరీతిఁ దెల్పు'మని వేఁడుకొనెను. భరతుఁ డాడినమాటల

వలననే, తన కుతంత్ర మాతని కిష్టము కాదని తెలిసికొనియు, నాతనిహృదయము మరల్పఁగలనను నమ్మకముతోఁ గైక భరతునివంకఁజూచి "నీతండ్రి యేమియుఁ గాలేదు. నేను పూర్వము దేవాసురసంగ్రామమందు, ఆయనకుఁజేసిన మేలు కుఁగా, ఆయన యిచ్చిన రెండువరములలో రాముని బదునాల్గేఁడు లరణ్యమునకుఁ బంపుమనియు, ఆ యుపకరణములతో భరతునకుఁ బట్టాభిషేకము గావింపుమనియు నడిగితిని. దానికియ్యకొని రాముఁడు సీతాలక్ష్మణసహితుఁడై యరణ్యమునకుఁ బోయెను. ధర్మనిరతుఁడై మీతండ్రివరములిచ్చియు, నన్ను, అపకీర్తిభాజనముగాఁ జేయుటకొఱకు రామునిఁ దలంచుకొనుచుఁ బుత్త్రశోకమున మృతుఁడయ్యెను. ఇది నావలననైన కార్యము. ఇది నీబుద్ధి కెట్లుతోఁచినను సరే. నీకుఁ పట్టాభిషేకము వెలయించు తలంపునఁజేసి లోకాపవాదమున కొడిగట్టి రామునిపాలై పోవలసిన యీ రాజ్యమును నీకుఁ దక్కించితిని. ఇఁక నీవు, ఇతరచింతలను మాని యీరాజ్యమును ఈభోగములను, అనుభవింపుము. నామాట వ్యర్థము కావింపకుము" అని చెప్పి విరమించెను. ఈమాటలు విన్నతోడనే భరతుఁడు నిశ్చేష్టితుఁడయ్యె. చిత్తరువులోని బొమ్మవలెనతఁడు గొంతతడ వూరకుండెను. ఏమియో చెప్పఁదలంచెఁగాని మాటలు రావయ్యె. నిట్టూర్పులు, అతని మొగమునుండి యాఁపరాక వెడలుచుండెను.

శాంతరస మొలుకుచుండు నతని వదనారవిందమున, ఇప్పు డొక్కవికారము కన్పట్టెను. కన్నుల నిప్పుకలు వెడలుచుండెను. క్రోధారుణాక్షుఁడైన భరతునిచూపులు కైక మొగము నుండి మరలి యొక్కపరి అంగీలో నడఁగియున్న ఖడ్గము వంకకుఁ బ్రసరిల్లెను. పరిచారికలు భయభ్రాంతలైరి. భరతుఁడేమి యుద్దేశించియున్నాఁడు? ఇది తల్లియిల్లుగాని రణరంగము కాదే. ఖడ్గముతోఁ బనియేమి? శత్రు లెవ్వరున్నారు? ఈ ఖడ్గమునకు వినియోగమెక్కడ? తన యనుఁగుఁదోఁబుట్టువైన శ్రీరామునకుఁ గైక కావించిన యపకృతికిఁ బ్రతికృతిగాఁ దల్లినే వ్రేయనుంకించెనా? స్త్రీవధమునకును, అందునుమాతృవధమునకును మనభరతుఁ డొడ్గునని చెప్ప నోరాడకున్నది. ఎంతతప్పుచేసినను దల్లి యదండ్యురాలుగదా! అట్లైన భరతుఁడు ఖడ్గమువంకఁజూడనేల? ఆత్మవధమునే యుద్దేశించెనాఁ తనకుఁ దనతల్లిదుశ్చేష్టితమువలనఁ గలుగఁబోవు లోకనింద? దలంచుకొని కుటిలమతియైన తనతల్లికోర్కెలెల్ల నేలఁగలుప నెంచి యాత్మవధమునే యుద్దేశించెనా? ఈ రెండును రామునకుఁ గారానిపనులే ఇవి మనభరతుఁ డేలయాచరించు? భరతుఁడు క్షణము యోజించి "రాక్షసీ! నీసంకల్ప మీడేఱునది కాదు. రామునరణ్యముపాలుగావించిననీవు నాకుఁగట్టఁదలఁచిన రాజ్యమును రాముఁడే పొందుఁగావుత. రాజర్షియైన మాతండ్రిని, అసత్యభయపాశముచేత నురిదీసిసకలసామ్రాజ్యపట్టాభి

షిక్తుఁడు కావలసిన రాఘవుని ఘోరారణ్యముల పాలుగావించిన నీపాపమునకు మేరగలదా? ఆరాముఁడెన్నఁడైన నీ కప్రియము గావించెనా? తుదకు మాతల్లి కౌసల్యయైన? ఆహా? కౌసల్య! కౌసల్యపేరు దలఁచుకొన్నమాత్ర నామనస్సు నీరైపోవుచున్నది. నే నామె మొగము నెట్లుచూడగలను? అయ్యో! నీకీబుద్ధి యెవ్వరుగఱపిరి? నేను రాజగృహమునకుఁ బోవునప్పుడు రాముఁడు నీమేడకువచ్చి ఇక్కడనీపాదములకుఁ బ్రణమిల్లఁగా నీవాతని గ్రుచ్చి కౌఁగిలించుకొని యెంత యానందించితివి? ఆప్రేమయెల్ల నేమి యయ్యె? ఆనాఁడు రాముని వెంటవచ్చిన సీతాదేవితో నెంతయో తడవు మంతనముండి యాదేవికి నీ వేమేమియో యాభరణములనిచ్చితివే, ఆప్రేమ యేమేటఁగలసె? దురాత్మికా! నీకీలోన, ఈబుద్ధి యెట్లుఘటిల్లె? నిన్ననవలసినది లేదు. నూఱుతలల విషసర్పమవని యెఱుఁగక పూలదండయని తలఁచి నినుఁ దలకెక్కించుకొనిన మాతండ్రిని, అనుకొనవలయును. అక్కటా! ఈదుఃఖమును నేను భరింపఁజాల, నేను రాజగృహమునుండి వచ్చిన వృత్తాంతము విని యెంత యానందించునో, యెన్ని వార్తలు నడుగునో, ఎంత ఆదరించునో! అట్టి మాతండ్రిని నిమిషమాత్రమున మృత్యువు పాలుగావించితివే. మాతాత దశరథునకుఁ దెల్పుమని చెప్పిన వార్తలనెల్ల నేనెవ్వరికిఁ జెప్పుదును? ఉభయకులపాంసనీ? నీవలన రఘుకులము యొక్క యౌన్నత్య

మెల్ల నేలపాలై పోయినది. నాకు నీరాజ్యమున నెవ్వరు దిక్కు? ఈ యయోధ్యాపట్టణ మరణ్యముపోలెఁ జూపట్టుచున్నది. నేను నీమొగము చూడఁజాల" నని భరతుఁడు శోకము నాఁపజాలక పెద్దపెట్టున నేడ్చెను. "నామనస్సు శ్రీరాముని పాదారవిందములయందు లగ్నమైయున్నది నీ వేమోయను కొంటివిగాని, సంకల్పమీడేఱునదిగాదు. ఈ భరతుఁడే దశరథునికుమారుఁడయ్యేనేని, జ్యేష్ఠునకు రావలసిన రాజ్యమును దానపహరించువాఁడు కాఁడు. ఇంతమాత్రమ్ముకాదు. నేను పాదచారినై కాననములకుఁ బోయి యారాముని బిలుచుకొని వచ్చి నీయెదుట-నీకన్నుల యెదుట—ఈయయోధ్యాసింహాసనమునఁ బ్రతిష్ఠించెదను. మఱియు, నేనాతనికి దాసుఁడనై యిహలోకభోగముల నెల్ల వర్జించి యీపదునాల్గు సంవత్సరములు తాపసుఁడనై యాతనిపాదములు గొల్చి బ్రతికెదను. రాముఁడు లేని యీ యయోధ్యాపట్టణమున భరతుఁడు క్షణమాత్రము నిలుచువాఁడుకాఁడు" అని చెప్పి భరతుఁడు చివాలునఁ గైకేయీసౌధము డిగిపోయెను.

షష్ఠాధ్యాయము

భరతుఁడు కౌసల్యయింటికిఁ బోయెను. కౌసల్య సహజముగానే పుత్త్రులయందువాత్సల్యముగలది. ఆయింతికి భరతుఁడన్నఁ బ్రాణము. సత్ప్రవర్తనము శాంతము కలవాఁడనియుఁ దన కుమారుఁడగు రామునకుఁ గడుఁ బ్రియుఁడనియు భరతునియందుఁ గౌసల్యకు మిక్కిలి ప్రేమ. అయిన, నామె యిప్పుడు భర్తృమరణకర్శితయై పుత్త్రవియోగవిహ్వలయై యున్నది. భరతుని జూడఁగానే, యామె కెట్టిసద్భావము నుదయింపలేదు పైపైని గొన్నాళ్ళుగాఁ బరిచారికలలోఁ గొందఱతని కపటవర్తనమును గూర్చి చెప్పుచున్నమాటలే యామె మదికిఁదోఁచెను. ఆర్తమనస్కులకు యుక్తాయుక్తములు దోఁపవు గదా! భరతుఁడు కనఁబడఁగానే, 'నాయనా! నీకోర్కులు ఫలించినవి కదా? నిష్కంటకమైన యీరాజ్యమును నీవును నీ తల్లియు యథేష్టముగా ననుభవింపుఁడు మాకు నాజ్ఞయైన నేనును సుమిత్రయు నెక్కడకైనఁ బోయెదము. ఎక్కడకో యననేల? మీతల్లికోర్కిమేరకు మేమునుమాకొడుకుగోడంద్ర తోడ వనవాసము గావించెదము. నీవు రాజవు గావున, రాష్ట్రము వదలిపోవుటకుఁగూడ మాకు నీయనుజ్ఞ కావలసి యున్నది" యని కౌసల్య వచించి యంతర్నిరుద్ధాశ్రువై యూరకుండెను. భరతుఁ డామెపాదములకుఁ బ్రణమిల్లినవాఁడై మూర్ఛిల్లెను. కొంతతడవునకుఁ దెప్పిఱిల్లి "తల్లీ! ప్రియుడైన నాజనకుని మరణవార్తయు, బ్రియతరులైన నాయ

న్నలయొక్కయు, సాధ్వీమణి జనకనందనయొక్కయు వనవాస వార్తయు విని యు గుండియలు ప్రీలిపోని యీకష్టాత్ముని నీవేమన్నను యుక్తముగానే యున్నది. అయినను, ఘోరపరిణామమైన యీకార్యమందు నాకెట్టిప్రవేశమును లేదు. నేను రాజగృహమ్మునందుండుటనుబట్టి యిక్కడ మాతల్లి కైకవలన నాయన్నలకైన యపకృతి నాకు లేశమాత్రమును దెలిసినది కాదు. నేనిక్కడ నేయున్న యెడలఁగార్యము లెట్లుపరిణమించి యుండునో, యిప్పుడు నేఁ జెప్పికొని యుపయోగమును లేదు. ఇదిగాక, దైవము ప్రతికూలమైన కాలమున మంచిమాటలు గూడ వంచనోక్తులట్ల గాన్పించు, కాకున్న, శైశవము మొదలు కైకకన్న నెక్కుడుప్రేమతో నన్ను నాదరించి నా సహజశీలము నందఱకన్న నెక్కువగా నెఱింగిన నీకే నేను సంశయితవ్యుఁడ నగుదునా? తల్లీ! యీభరతుఁడు రాముని వనవాసము గోరెనని నిక్కముగానే తలంచితివా? కర్కశారణ్యములలో రాముడు జటాజినములు ధరించి స్థండిలశాయియై పర్ణకుటీరములలోఁ బడరానిపాట్లు పడుచుండఁగా, ఈభరతుఁ డిక్కడ రాజభోగములు నిశ్చింతముగా ననుభవింపఁగలడనియే తలంచితివా! నీవలన నెట్టిమాటలు వింటిని! ఆహా! యీభరతుఁ డెట్టివాఁడైన నగుఁగాక భ్రాతృవనవాసమునుగోరినవాఁడు కాఁడు. పితృమరణము నిచ్ఛగించినవాఁడు కాఁడు. కౌసల్యాదేవి కడుపులోఁ జిచ్చుదరికొలుప నెంచిన వాఁడుకాఁడు, జనకనందన నరణ్యము పాల్సేయఁ దలంచిన వాఁడు కాఁడు అక్కటా! ధర్మాధర్మము లరయు వారే లేరై రిగా! నాదుఃఖము నేనెవ్వరితోఁ జెప్పికొందు? కైక

మొగ మెట్లు చూతు? కౌసల్యకుఁ బ్రత్యయ మెట్లు ఘటింతు?" అని పైపయి నావరించుకొనుచున్న విషాదముచేతఁ బరవశుఁడై లయకాలమందు భూమిమీఁదఁబడు నింద్రుని కేతువువలె భరతుఁడు కౌసల్యపాదములయొద్ద మరల మూర్ఛిల్లె. కౌసల్య మనస్సు నీరై పోయెను. ఆఁపరాని దుఃఖమున వికటమనస్కురాలగుటవలన, ఆమె భరతుని నేమియో మాటిమాటికిఁ గాని, యామెకు నిక్కముగా భరతుని సత్ప్రవర్తనము దెలియకున్నదా? భరతుఁడు మూర్ఛనుండి లేచి ప్రక్కనే శైత్యోపచారములు చేయుచున్న కౌసల్య మొగమువంక దృష్టినిడి 'శ్రీరాముని వనవాసమునకు నేను సమ్మతించిన వాఁడనేని, ఊర్ధ్వలోకమునకుఁ దప్పినవాఁడ నగుదు. గురుద్రోహ మొనరించువాని కెట్టిదురితమో, గృహదాహకునకును విషము పెట్టువానికి నెట్టివృజినమో, పరధనపరకాంతాపహర్త కెట్టిపాపమో, బ్రహ్మవిధులగు, పెద్దలతో నల్లసము లాడు తులువల కెట్టిపాతకమో. శ్రీరాముని వనవాసమునకు సమ్మతించిన వాని కదియగును గాఁవుత. నేను లేనిసమయమున నాతల్లి కైకవలననైన యీ ఘోరపుఁబనిలో నా కెట్టి సంబంధమున్న, ఈ భూమ్యాకాశములు నన్నుప్పళించి వేయునుగాతఁ. నామస్తకము సహస్రధా భిన్నమై దిగంతముల కొక్కొక్కతునియయై పోవునుగాక" అని దారుణముగాఁ బలికి కన్నీరు నించుచు ఊరకుండెను.

* * * *

అయోధ్యలో దశరథునకుత్తర క్రియలు చేయుట యొకటి భరతునకు శేషించియుండెను. శోకసముద్రమున

మునిగినవా(డయ్యెను, బరలోకచింతకలవా(డగుట(జేసి, తన యమ్మలికమ్మనా(పికొనివసిష్ఠాదిపురోహితుల పలుకులూ(ది యథాశాస్త్రముగ సావధానముగ భరతు(డు పైతృకక్రియలు నెఱవేర్చెను. పదునాల్గువదివసమున వసిష్ఠాది పురోహితులు భరతుని బట్టాభిషేకముచేసికొమ్మని చెప్పుటకు రాజమంత్రుల తోడి యాలోచనలుసల్పి యొక్క పెద్దసభ నేర్పాటుచేసివృద్ధులైనవారెల్ల ననేకవిధముల రాజ్యభారవాహకు(డవు గమ్మని భరతుని సంప్రార్థించిరి. కాని యామాటలు మన భరతుని చెవి కెక్కినవికావు. జ్యేష్ఠు(డు రాజ్యమునకు వచ్చుట కుల క్రమాగతమైన ధర్మమనియు, శ్రీరాముని వనవాసము పితృ నిర్దిష్టమయ్యెను, గైకేయియొక్క వంచనకులో(బడియాయన కావించిన శాసనముకావున నది కాగూ(డదనియు. భరతు(డొత్తిచెప్పి రఘురాముని మరల(బురికి(బిలుచుకొనివచ్చుటకు(దన కనుజ్ఞయిమ్మని పౌరులనెల్ల వేడుకొనెను. ఈ(వేడికోలునకు(బౌరులెట్టి యనుమోదముతో సమ్మతించిరో, భరతుని సౌజన్యమునుగూర్చి వారి కెట్టియభిప్రాయ ముదయించెనో, వ్రాయవలసిన యవసరములేదు. ధర్మదేవతయే భూలోకమున కవతరిల్లెనా? కాక భరతు(డే మాటలాడు చున్నాడా? అరచేతిలోనున్న రాజ్యభోగముల(బరిత్యజించి, ధర్మాచరణ నిమిత్తము సవతితల్లికొడుకునకు(దనసింహాసనము నర్పింపనున్న యీభరతు(డు మానవుడా? కాక దేవు(డా? సభ్యులు విస్మయార్ణవమున మునింగిరి. వసిష్ఠాదిపురోహితు లప్పరమసౌజన్యుని యెదుటనోరెత్తలేక మానుసైరి బ్రాహ్మ

ణోత్తము లానందాశ్రువులతో మనఃపూర్వకముగా భరతుఁడు సిద్ధసంకల్పుఁడగును గావుత మని యాశీర్వదించిరి.

భరతుఁడు రాముని నాహ్వానించుటకు సైన్యముతో వెడలవలయునని తలఁచి, అరణ్యమార్గము నెల్లఁ జక్కఁబఱుప నసంఖ్యులైన పనివారిని నియోగించెను. రామదర్శన కుతూహలులు గావున, వారునారాత్రిలోన మార్గము మిఱ్ఱుపల్లములు లేకుండ సైన్యముపోవుటకు వలసైన తెఱంగున బలుపను లొనర్చి సుగమమ్ముగావించిరి. భరతుఁడు తన తల్లులతోడను పురోహితులతోడను రాజమంత్రులతోడను గతిపయసైన్యవర్గముతోడను వెడలి కొంతదూర మరిగి యాపూఁటకు గంగానదీతీరమున శృంగిబేరమను జనస్థానమున నిలిచెను. ఇక్కడ గుహుఁడను నిషాదనేతవలన రామలక్ష్మణులుపోయినమార్గము దెలిసికొని, యాయన సహాయ్యమునఁ బరివారముతోడ జాహ్నవి నుత్తరించి మఱునాఁడు భరతుఁడు భరద్వాజునాశ్రమమునకు వచ్చెను. ఈగుహుఁడు దశరథునకుమిత్రుఁడు. సైన్యముతో వచ్చు భరతునిజూచి రాముని వనమునకుఁ దఱిమినది చాలక, యాయన ప్రాణములమీఁది కెత్తివచ్చుచున్నాఁడని తలఁచి యాసుగుణనిధిని దొల్తఁ బలువిధములఁ బరీక్షించి చూచెను. ఆవల యథార్థము తెలిసికొని, గుహుఁడు భరతునకు రామలక్ష్మణుల వృత్తాంతములన్నియుఁ జెప్పెను. ఆనాఁటి రాత్రి రామలక్ష్మణు లెక్కడ నిదురపోయినదియుఁ, దినుటకు నాహారము నెట్లుసంపాదించుకొనినదియుఁ, ద్రావుటకునీ రెక్కడ నుండి తెచ్చుకొన్నదియు, మఱి యేదిక్కునకుఁ బ్రయాణమై

పోయినదియు, నీయుదంతములనెల్ల భరతుఁడు సవిస్తరముగఁ దెలిసికొనెను. రామలక్ష్మణులు పరుండిన స్థలముఁజూచినపుడు భరతునకుఁ గడుపు భగ్గని మండిపోయెను. ఆరాత్రియొక్క యింగుదీతరువుమూలమున దర్భలతోఁ బడక నేర్పఱిచికొని జానకీదేవియు శ్రీరాములు నిద్రించిరి. కొంతదూరమున ధనుర్బాణములు ధరించి లక్ష్మణుఁడు వారిఁగాపాడుచు విశ్రమించి యుండెను. గడ్డిపోఁచలతోఁ గూర్చబడిన యాశయ్యను దన తల్లులకుఁ జూపి భరతుఁ డత్యంతము పరితపించెను.

"ఉ. కంటిరె తల్లులార! రఘుకాంతుఁడు నాఁటిరాత్రియామ నిందు దీ
కంటకదర్భశయ్యపయిఁ గన్నుమొగిడ్చి శయించె; నల్లవే;
కంటిరె నల్గియున్న యది; కాయదురాపిడిగుర్తు లల్లనే
యంటినఁ గందుమేనఁట! కుశాస్తరణమ్మఁట! యేమిచెప్పుదున్

సీ. ప్రాసాదతతుల నుప్పరిగల విహరించి
నట్టిఱేఁ డుండెనే చెట్టునీడ!
హైమతల్పాళి నుద్యానమ్ములం దుండు
ఘనుఁడు చరించెనే కటికినేల।

మలయానిలము వీవఁ దలిరుఁ బాన్పుల బండు
ధన్యుఁడు కూర్కెనే దర్భశయ్య!
మంగళధ్వనులు చెలంగ మేల్కను నృప
వరుఁడు మేల్కొనియె నేవాశితముల!

తే. ప్రోడి చిలుకపలుకులు మోదమునను
నినెడి పతి యెట్లు వినియెనో వికటసత్త్వ
బరుషరవములు! వేనవేల్ ప్రజలుకొల్వ
నుండు నతఁ డెట్టులుండెనో యొంటిలునిచట!

సీ. మొగసురాసేలయో వర హైమరాజత
ప్రాసాదములయో నా రామ! నీకు
కఱకుదర్భలప్రోవు నెఱిమించు మెత్తని
పానుపులాయెనా భ్రాత! నీకు
గారవృక్షముకొమ్మలా రాణఁబట్టున
నల్లిన చందువా యన్న! నీకు
హోరను గాలియే యుఱిపలుపీచదు
వింజామరగల గాలి విభుఁడ! నీకు

తే. వంధిమాగధనుతిగీత వాద్యగానము
పరుష కాకనినాదమె పరమపురుష!
కనకభూషణరాజినిస్స్వనము లకట
ఝిల్లికాగణరావమా శ్రీయుతాంగ!

కం. జనకునిసుతయఁట ; దశరథు
జనపతి కోడలఁట ; రామసతియఁట ; ప్రియద
ర్శనయఁట ; యీసీతయుఁ దా
వని నేలను బండె ! నింత పాపముగలదే?

కం. ఇది మాయన్న పరుండిన
యది, శయనము ; కఠినధరణి నటునిటు పొర్లన్
జెదరి నలంగిను బూరియు ;
మృదుతనునకు దర్భశయ్య మేమనవచ్చున్ ?

ఉ. జానకి యుత్తమంబయిన శయ్యయిదే ; యట నామెసొమ్ములన్
మేన ధరించియే బడలి నిద్దురపొందె నటంచుఁ దోఁచెడిన్ ;
మా నుగ నీఁదునందు నవె మంజుల కాంచనసూక్ష్మ రేణువుల్
కానఁగనయ్యెడిన్ ; విధినికారము నేమనవచ్చు ? దైవమా!

ఉ. భామిని యుత్తరీయమిటుఁ బట్టుకొనెన్ గనుఁగొంటిరే! కుశా
స్తోమమునన్ దుకూలమున సూక్ష్మపుఁదంతువు లిందు రాజిలెన్;
నామెసిసాక్షిరో సతికి నాఁడునిశయ్యయె సౌఖ్యదాయియై
నేమెయినున్న నద్దివగ నేఁడు శయించుట సీత యిద్ధ్యోడన్.

చం. కటకట! యెంతపాపుఁడను గష్టుజీవిని నానిమిత్తమై
కటికిలత రాఘవుండు తనకోమలితో నిటువంటిశయ్యపై
గటికిధరిత్రి దర్భలను గన్ను మొగుడ్చుట గల్గె దిక్కులేకే
నటు, వెత యింతకన్నఁ గలదా? తలపోయఁగ గద్గ భగ్గనెన్.

ఉ. పుట్టెను సార్వభౌమకులమున్ వెలిఁగించుచు; లోకసమ్మతిన్
బట్టఁగ సర్వలోకహితభావముఁ జయించె నీతికిన్
బట్టయి; యట్టిసుందరుఁడు పద్మదళాక్షుఁడు రక్తలోచనుం
డిట్టి కఠోరతల్పముపయిన్ బవళింపఁగఁ గల్గె నేమనన్!

కం. ధన్యుఁడు మహానుభావుఁడు
మాన్యుఁడు సౌమిత్రియే సుమా! కష్టదశన్
వన్యస్థలి నన్నను సౌ
జన్యమునన్ వెంటనంటె సమయజ్ఞుం డై.

ఆ. ధన్యురాలు సీత; తనపతితోడుత
వనికి నేఁగెఁ గుతుకమునను సరగ;
మన కుచేష్టఁ దలఁప మనల రాముండు ప్ర
సాదదృష్టిఁ గనుట సంశయంబ

ఆ. దశరథుండు విబుధధామంబుఁ జేరుట
రామవిభుఁడు గహనరాజిఁ బడుట
నారకాటిలేమి నల్గాడు నావిక
పోలె ధరణితలము జాలిఁబడియె

ఇది మన్నిమిత్తమ్మున రఘుకులాలంకారునకుఁ బాటిల్లిన యొడరుగావున,

ఉ. పండెద నింతనుండి తృణపర్ణచయంబుననొంటె భూమిపై
నొండె; ధరించెదన్ బడల; నూనెద నారల నెల్లవేళలన్

బండులఁ గందమూలములఁ బ్రాణమునిల్పెదఁ ; దక్కుకాలమే
నుండెద పోయి గానమున ; నోరిమి నన్న ప్రతిజ్ఞఁ దీర్చెదన్.

ఉ. ఏలెదుఁగాక రామవిభుఁ డీయిల లక్ష్మణుతోడ ; నన్నుకై
కాలసమేతుఁ గానననివాసము సేయుము నాచెదండగున్
జాళిని చిన్నతమ్ముఁ ; డటుబ్రాహ్మణముఖ్యులయోగ్యులోన సీ
తాలల సేసఁ బట్టము యథావిధిఁ గట్టి సుఖింపుమీ గాకెడన్

ఉ. దేవతలార ! మెచ్చిన నీర్పుఁడు నాయభిరాంత్రిరంబు ; నే
నావిభు రామచంద్రు చరణమ్ముల ప్రాలి యనేకరీతులన్
వావిరి వేఁడుకొందు ; రఘునన్నుఁడు నామతిఁ బోసఁగని నే
నే నని ముందు నుంచు ; నటుపైటికి నన్ను నుపేక్ష సేసెడున్?"

[ఆ. వా. రా.]

భరతుఁడు విషాదభరమున నా రాత్రి యెట్లో గడపి తెల్లవాఱునంతకు గంగానదిని దాఁటి సైన్యము నొక్కచో నిలిపి వసిష్ఠునితో భరద్వాజమహర్షిని దర్శింపఁబోయెను. అక్కడ భరతుఁడు మరల తనయుద్దేశమును దెలిపికొనవలసిన వాఁడయ్యెను. కించిద్జ్ఞుఁడు హీనకులుఁడు నీతిమార్గానభిజ్ఞుఁడైన గుహుఁడు సందేహించెఁగాక, యది భరతున కంత విపరీతముగాఁ దోఁపలేదు. కాని సర్వజ్ఞుఁడైన భరద్వాజుఁడు తనపూన్కిఁగూర్చి సందియపడి రాముని యన్నవలను జెప్ప నాలోచించినప్పుడు భరతుఁడు నిశ్చేష్టితుఁడయ్యెను. ఈలోన యున్నరూపు వసిష్ఠుఁడు భరద్వాజున కెఱింగించెను. ఆదిన మెల్ల నచటన యునిచికొని, భరద్వాజుఁడు భరతుని పరివారమున కెల్ల విందుచేసి యనేకములైన యితిహాసములతో భరతునకు నతనితల్లులకును మనస్తాపోపశమనము గావించుచుండెను.

సప్తమాధ్యాయము

'ఇక్కడికి ౨౪ యోజనములు దూరమునఁ జిత్రకూటమను పర్వతమున్నది. దానికి నుత్తరపుదిశను గంగానది ప్రవహించుచుండును. తత్తీరమునఁ దరులతాసుందరమైన యొక్క వనము కలదు. ఆ శైలమునకును వనమునకును నడుమనున్న యభిరామభూమియే శ్రీరాముఁ డుండుచోటు. దక్షిణముగాఁ గుడిత్రట్టు పోయినయెడల మీకొక్కబాట కాన్పించును. ఆ త్రోవఁబోయిన శ్రీరాముని పర్ణశాల మీకుఁ జూడనగును' అని భరద్వాజమహర్షి గహనమైన యక్కాననప్రదేశమున శ్రీరాముని వెదకుటకనువైనమార్గమును జెప్పివేసెను. భరతశత్రుఘ్నులు తల్లులు వసిష్ఠాదులు తక్కిన సైన్యమును పయనమై యమ్మహారణ్యమునందలి విశేషములు చూచుచుఁ బోవుచుండిరి. వారికీమహారణ్య మద్భుతాపాదకమై యుండెను వారిదివఱ కెన్నఁడును జూడని వనసత్త్వములు దృగ్గోచరములై యదృశ్యములగుచుండెను. ఒక్కొక్కయెడ సమీపమునను, ఒక్కొక్కయెడఁ గొంతదూరమును, ఘోరమైన శబ్దములు వినఁబడుచుండెను. మనుష్యసంచార మెన్నఁడు నెఱుఁగనివి కావున, సామాన్యమైన జంతువర్గములుగూడ వీరిఁజూచి దిక్కుతోఁపక యొక్కచోటనుండి వేఱొకచోటికిఁ బరుగెత్తుచుండెను. సైన్యమువచ్చు రభసమునకు భయపడి యడవియేనుఁగులు తమదంతములతోఁ బ్రక్కనున్న వృక్షములఁ ద్రుమ్ముచు ఘీంకారములు చేయుచుఁ బేరెమెత్తుచుం

డెను. గుఱ్ఱముల గిట్టలతాఁకునఁ బైకెగసినధూళి యాకాశమును గప్పివైచెను. కంటకపాషాణాదులవలనఁ గొన్నియెడల ముందుకు నడచుటయే దుర్ఘటముగా నుండెను. ఇట్లు కొంత దూరము దక్షిణముగాఁ బోయినతర్వాత నమ్మహారణ్యమున నొక్క రమణీయవనప్రదేశము కన్నులకుఁ బొడకట్టెను. ఆకాశము నంటికొనియుండు వృక్షములుగాని, దారిని నిరోధించు తరుగుల్మలతాదులుగాని లేక యచ్చోటు వాసయోగ్యమైన స్థలమువలెఁ గనఁబడియె. భరతుఁ డక్కడఁ దనపల్లకిదిగి సాధువులైన కొందఱుఁ జారుల నియోగించెను. వారు కొంత దూర మరిగి చూడఁగా, దూరమునఁ బొగ లేగుచుండెను. దానిఁబట్టి మనుష్యసంచార మూహించి యావార్తవారుభరతునకుఁ దెలిపిరి. రామలక్ష్మణుల యాశ్రమమిదియ కావలయు నని యూహించి సైన్యమునందయుండ నియోగించి 'ఎప్పుడెప్పుడక్కడకుఁ బోనగునా? ఎప్పుడు శ్రీరాముని దర్శింతునా' యని భరతుడు శత్రుఘ్నునితోడ వసిష్ఠునితోడఁ బాదచారియై యాపొగ కనఁబడిన దిక్కునకు వడివడిగాఁ బోవుచుండెను.

మన మిప్పుడు భరతుని నొక్కింత వదలి సీతారామలక్షణులు చిత్రకూటమునొద్ద నేమిచేయుచుండిరో గనుంగొనవలయును.

(స్థానము — శ్రీరాముని పర్ణశాల వెలుపల)

రాముడు:— ప్రేయసీ! నీవు నాతోడ నుండుటఁ జేసి, యీ మహారణ్యమే నాకు నందనోద్యానమువలెఁ గన్పట్టుచున్నది. ఆహా! ఈ చందన వృక్షములును, ఈ లవలీ నికుంజములును ఎంత మనోహరములు!

సీత:-నాథా! ఈ తరుపుంజములు సూర్యకిరణములను మును ముట్టఁ గప్పివేసినను, నిన్నటికన్న నీదినము, ఎండపుర్భర ముగానున్నది. మనము మందాకినివైపునకుఁ బోవుదము.

రాముడు:-(నడుచుచు) ప్రాణేశ్వరీ! ఇయ్యడుగుజాడలుచూచితివా? (నేలవంకఁజూపి) ఇవి యేమని తలంచుచున్నావు?

సీత:-ఇట్టివి మన పర్ణశాలవనమున నేనెన్నఁడును జూచినది లేదు. ఇవి యేమై యుండునో?

రాముడు:- ఇవి పెద్దపులిపోయిన యడుగుజాడలు. ఇక్కడఁ ప్రదేశమొకింత యార్ద్రసికతామయముగా నుండుటంబట్టి

సీత:-నాథా పెద్దపులియన్న నా గుండియ లదరుచున్నవి. మొన్న గడ్డిమాటుననుండి మనపై నుఱికిన పులిమాట స్మరించుకొనిన, ఇప్పటికి నాకు భయమగుచున్నది. అప్పుడు లక్ష్మణుఁడు జాగరూకుఁడుగా నుండఁబట్టి సరిపోయెఁ గాని, లేకయున్న నీపాటికిఁ గైకకోర్కులు ఫలించియే యుండును.

రాముడు:-కైక మన కుపకారిణియే యైనది. కాకున్న మన మీయటవీప్రదేశమందలి విశేషములింత యెఱుంగఁజాలుదుమా! ఋషికులముయొక్క యనుభోగములఁ బ్రత్యక్షముగా నిట్లుకన్నులతోఁ జూడఁ గలుగుదుమా?

సీత:-ఆహా! ఇప్పటికి మందాకిని యేఁదినుండి వచ్చు చల్లని పిన్న తెమ్మెరలు మనల సోఁకుచున్నవి. ఈనది యెంత రమణీయముగానున్నది.

చ. వికచసరోజ గర్భమున భృంగము డాఁగుటయూఁతలాడుచుఁ బా
యక నిజ కాంతతోడఁ ; గలహంస ముదగ్రతరంగడోల పాం
సికనిడి యాడుచుం ; గోకిలపుంజెల్ల దరిఁజే ఫలసమృద్ధశా
ఖికతుది నిల్చి, నీరుకొని ప్రేమ నొసఁగున కిమ్చుఁ బ్రీతితోఁజే.

మన మిక్కడఁ గొంతతడవు ఈఛాయావృక్షములనీడఁ గూరుచుందము.

సీతయు రాముఁడును మందాకినీతీరమునఁ గూర్చుండిరి. కొంతసేపటికి ఉత్తరపు దిక్కున నొక్క కలకలము వినవచ్చెను. అది తొల్త నల్పరూపముగా నుండఁబట్టి వన్యసత్త్వముల ఘోషముగాఁ దలంచి శ్రీరాముఁడు తన ధనుర్బాణముల సరిపఱచికొని యూరకుండెను. కాని, యానాదము ప్రతిక్షణ మధిక మగుటఁబట్టియు, ధరాపరాగము మింటికెగయుటం బట్టియు సైన్యసంచార మూహించి యెవ్వఁడైన ఱేఁడు వేఁటకు రాఁబోలు ననితలఁచి రాముఁడు కారణ మారయు మని లక్ష్మణుని నియోగించెను. లక్ష్మణుఁడు పోయి కొంతతడవునకు సత్వరముగాఁ దిరిగి వచ్చి సంభ్రమముతో "అన్నయ్యా! ధనుర్బాణములు ధరించి యుద్ధసన్నద్ధుఁడవు గమ్ము. సీతాదేవిని గుహలోనికిఁ బొమ్మనుము. మనమీఁది కపారమైన సైన్యముతోడ భరతుఁ డెత్తివచ్చుచున్నాఁడు" అని విన్నవించెను.

రాముఁడు:-భరతుఁడు! భరతుఁడు!!-మన మీఁది కెత్తివచ్చుచున్నాఁడు! నీవు మేల్కొని యున్నావా? లేక కలవరించుచున్నావా?

లక్ష్మణుఁడు:—నేను మేల్కొనియే యున్నాను. లోకవృత్త మెఱుంగక, కైక కపటమునకులోనై రాజ్యముకోల్పోయిన నీవే కలవరింపవలయు. నీకు సందేహమైన గొంత ముందుకువచ్చి యీ రసాలతరువు నెక్కి యుత్తరువు వంకఁజూడుము.

రాముడు:—నీవు చూచితివే! నీకేమి కనుపట్టినది?

లక్ష్మణుఁడు:—భరతుని కోవిదార కేతనమును, దానిఁ గాపాడుచుఁ జుట్టుకొనియున్న యనంతసైన్యమును, రథగజతురగపదాతివర్గమును బొడకట్టినవి.

రాముఁడు:— నీకు మనతండ్రి దశరథుని శ్వేతచ్ఛత్రము గనఁబడ లేదా?

లక్ష్మణుడు:—లేదు. అదే కలకలము మఱింత దఱియుచున్నది. మన కింక వ్యవధానము లేదు, నీవు కవచము దొడిగికొని యుద్ధసన్నద్ధుఁడ వగుటయొండె, భరతుని చేతితోఁ బడుటయొండె శేషించియున్నది.

రాముఁడు:—లక్ష్మణా! నీవు ప్రాజ్ఞుండవయ్యును, వృద్ధసంసేవ లేనివాఁడ వగుటఁజేసి యన్యాయ్యమును దలంచుచున్నావు. ఆభరతుఁడు నీకెన్నఁడేని నెగ్గాచరించెనా? ఏల నీకీ సందియము? మన మడవికివచ్చిన మూఁడుదినములలోన భరతుఁడు క్రొత్తవాఁడయ్యెనా? రాజ్యలోభము నీవివేకమును మ్రింగివేసినది కాఁబోలు. కాకున్న నాప్రియసోదరుఁడు ప్రాణాధికుఁడు నీకంటె నాకు నతిభక్తుఁడైనవాఁడు భరతునితోడఁ బోర నన్నుద్యమింపు

మందువా? ఈ భరతుఁడు మనలఁ జంపుటకు వచ్చుచున్న వాఁడు కాఁడు. రాజగృహమునుండి యయోధ్యకువచ్చి, తానులేనిసమయమునఁ దనతల్లిచేసిన యకృత్యమును దలఁచుకొని మనల మరల నయోధ్యకుఁ దోడ్కొని పోవుటకుఁ బరివారముతోడ వచ్చుచున్నాఁడు. ఐనను, నా మనస్సున కేమోయొక్క యశుభశంకతోఁచుచున్నది. మనతండ్రి యాభరతునితోడ రాకుండునా? వచ్చుచున్న శ్వేతచ్ఛత్ర మేలరాదు? ఆయన మనల నెడఁబాపియయోధ్యలో నిల్వఁగలఁడా? మనతండ్రిని గూర్చినేఁ డెట్టి వార్త మనకు వినమన్నదో?

ఇట్లు పలికి శ్రీరాముఁడు తనలో మఱియు నేమేమో తలంచుకొనుచు నప్రయత్నముగఁ దన పర్ణశాల వచ్చిచేరెను.

అక్కడ భరతశత్రుఘ్నులును - సుమంత్రుఁడును - గుహుఁడును- పాదచారులై ముందువచ్చుచుండిరి. కొంతదూరమున, వెనుక దశరథుని భార్యలును, వసిష్ఠుఁడును, వారివెనుకఁ దక్క సైన్యమును వచ్చుచుండెను. ధూమమును జూచి యాశ్రమస్థలము దగ్గఱితిమని యనుకొనిరిగాని, యెంత దూరము నడచినను వారికి శ్రీరామపాదవిన్యాస ధన్యమైన ధరణీతలము కనుపట్టకుండెను. కఠినములైన శిలలును గంటకములును త్రోవ నావరించుకొనియుండెను. అప్పటికి మధ్యాహ్నము కావచ్చుచుండెను చండకిరణుఁడా కాశమధ్యమునకు

వచ్చి దుర్నిరీక్ష్యమైన తేజస్సుతో భూమివంకఁ జూచు చుండెను. కౌసల్య మొదలగువారు పాదచారిణులే యైరో గాక పల్లకీలలోనే వచ్చుచుండిరో తెలియదు. చిత్రకూట పర్వతములోని రాలవలని సెగ దుర్భరమైనందున, వన్యసత్త్వములు చెట్లమాటుకుఁ బోవుచు నీళ్ళదరుల నారయుచుఁ జెరలాడుచుండెను. భరతుఁడు ముందునడచుచుండెను. వెనుక శత్రుఘ్నుఁడును గుహసుమంత్రులును వచ్చుచుండిరి. ఇట్లు నడచునెడ, వారికిఁ గొన్నికడలఁ జెట్లకుఁ గట్టియున్న గుడ్డపేలికలు కనఁబడెను. అవి యాశ్రమవాసు లడవిలోఁ ద్రోవ తప్పకుండఁ దమకుటీరముల వలను గనుఁగొనుట కేర్పఱచు కొన్న సంకేతములుగా వా రూహించిరి. హోమధూమము నిబిడమై యాశ్రమముయొక్క సామీప్యమున వెల్వరించు చుండెను. కొంతదూరము నడవఁగా, వారికిఁ జెట్లమాటు తొలఁగియొక్కయాకుటిల్లు పొడకట్టెను. అప్పుడు భరతుఁడు శత్రుఘ్నునితో 'తమ్ముఁడా! మనకు భరద్వాజమహర్షి సూచించిన యశ్రమ ప్రదేశ మిదియె. నానిమిత్తమై శ్రీరాముఁ డీ ఘోరారణ్యమున నివసించుట తలఁచుకొన్న నాబుద్ధి నన్ను విడనాడిపోవుచున్నది. నాకళ్ళు వడఁకు చున్నవి. నేను నడవఁజాల. నన్ను గట్టిగాఁ బట్టుకొనుము' అని చెప్పుచు వారు ముందుకు నడిచి పర్ణశాలయొక్క పురోభాగమునకు వచ్చిరి.

శ్రీరాముఁడు పర్ణశాలకు వెలుపల నొక్క దర్భసంస్తరణమ్ముమీఁదఁ గూరుచుండియుండెను. జానకీదేవి ప్రక్క నొదిఁగి నిలిచియుండెను. శిరస్సున జటాకలాపముతో నార వస్త్రములు కట్టుకొని కృష్ణాజిన ముత్తరీయముగా ధూళి ధూసరితవేషముతో నివురుకప్పిన నిప్పువలెనున్న యన్నను గుఱితించి భరతశత్రుఘ్నులు పరువెత్తికొనిపోయి 'అన్నా!' యని పాదములపైఁ బడిరి. అప్పుడు భరతుని చిత్తవృత్తి యెట్లుండెనో యూహించికొనవలయుఁగాని వ్రాయనలవికాదు. కన్నెత్తి చూచి యేమో మాటలాడఁ బ్రయత్నించెను గాని, 'అన్నా' యనుటతక్క భరతుఁడు రెండవమాట మాటాడలేక పోయెను. కన్నుల నూరక నీరు వెడలుచుండెను. అప్పుడు శ్రీరాముఁడు వారల లేవనెత్తి కౌఁగిలించుకొని శాంతవచనములతో వారికలఁకఁ బాపి ప్రక్కఁ గూర్చుండఁ బెట్టుకొని, "తమ్ములార! ఏలయీదుర్గమాటవులకువచ్చితిరి? అయోధ్యలో నాయనకు నేమమా? వృద్ధరాజునువిడిచి మీరిట్లు రాఁజెల్లునా? మద్వియోగదుఃఖమున వనరుచున్న నాయనకుఁ గన్నులయెదుట మీరైన నుండఁగూడదయ్యెనా? మీరాకకు తల్లులు సమ్మతించిరే?" యనునంతకు భరతుఁడు దశరథుని మరణవార్తయుఁ దాను దల్లులతోను బౌరులతోను వచ్చినపనియు నన్నకుఁ జెప్పివేసెను.

"తరల. నినుఁ దలంచియ యేడ్చుచున్ మఱి నీదు దర్శనకాంక్షియై
నినుఁ దలంగక యున్నబుద్ధిని నేర లేమియుఁ ద్రిప్పఁగా

ననఘు! నీవిడనాడుటన్ భవదార్తిపీడితుఁడౌచు నీ
జనకుఁడకట! యస్తమించెను జాల నిన్నె స్మరించుచున్!"

రామలక్ష్మణుల మొదలంట నఱకఁబడిన కదళీతరువులవలె నేల కొఱిగిరి.

"సమ్ముఖముననుండి పితృకార్యములు నెఱవేర్చిన మీరు ధన్యులరు గదా! నాయట్టి నిర్భాగ్యుఁ డుండియేమి, లేకుండియేమి? అక్కటా? మధ్యమలోకము నిరస్త ప్రకాశమే యయ్యెనా? లక్ష్మణా! మనకింక దిక్కెవ్వరు? ఆహా! యెట్టిదుర్దినము" అని రాముఁడు శోకభరమ్మునఁ బెక్కువగలఁ బెద్దయుం బ్రొద్దువగచి మరల ధైర్యముఁ దెచ్చుకొని తమ్ములతోడ జానకితోడ మందాకినీతీరమునకుఁ బోయి యక్కడఁ గావలయు పితృకార్యము లాచరించెను. ఈలోనకౌసల్యాదులు తల్లులును వసిష్ఠుఁడును పౌరులును నందఱు వీరిని గలసికొనిరి. అప్పుడు స్నానమాడి తడిసిన నారచీరలతో విరియఁబడిన జటాబంధములతో నీరు కాఱుచుండఁ దమపాదములకుఁ బ్రణమిల్లిన కొడుకుగోడండ్రఁ జూచి కౌశల్యాసుమిత్రల హృదయము లేమైయుండునో యెవ్వఁడు వర్ణింపగలఁడు?

అష్టమాధ్యాయము

ఆ రాత్రియెల్ల శోకమయమై గడచిపోయెను. మఱునటి దినము కర్తవ్యాంశములు నివేదించువాఁడై భరతుఁడు శ్రీరాముని బురికి రాకతప్పదని తీవరింపసాగెను.

రాముఁడు:—వత్సా! నీకోర్కె కొనసాగునదికాదు. పితృనాజ్ఞ యెల్లవిధములనను ల్లంఘనీయము. సామ్రాజ్యసింహాసనమున నునుచుట కెట్టియధికారము కలదో, తండ్రికి నన్ను వనవాసమున కనుచుటకు నట్టియధికారము కలదు. ఆయనకోర్కె మేరకుఁ బదునాల్గేఁడు లరణ్యవాసము సల్పి యూవల నయోధ్యకు మరలివచ్చెద.

భరతుఁడు:—ఇది, యాయనకోర్కెయేయైన, నేను జెప్పునది యేమియును లేదు. నాతల్లి కైకవలననైన తంత్రమునకు లోఁబడి యాయన కావించినశాసనము గావున.

రాముఁడు:—ఎట్టిదైనను, తండ్రియాజ్ఞ యాజ్ఞయే. తల్లికిఁ గూడఁ బ్రీతికరము కావుటంబట్టి, ఈ వనవాసము నా కెక్కువగా నుపాదేయమగుచున్నది.

భరతుఁడు:—విపరీతబుద్ధియైయెట్లో యనర్థమును వేఁడెఁగాక, నాతల్లి పశ్చాత్తప్తయై నిన్నుఁ బురమునకుఁ దోడ్కొని పోవ వచ్చియున్నది. ఆమెయొక్కయుఁ, దక్కిన తల్లులయొక్కయు మాటలు నీకు గ్రాహ్యములుగావా?

రాముఁడు:—అవును; ఐనను నాకుఁ జరమోక్తిగాఁ దండ్రి విధించిన వనవాస మవశ్యకర్తవ్యమని తోఁచుచున్నది. ఆయనమాటలనే నేయుల్లంఘించితినేని, లోకమునఁ బితృ నాజ్ఞ పరిపాలించువాఁడెవ్వఁడుండును? నన్నీయుద్యమము నుండి మరల్పరాదు. ఈపదునాల్గేఁడులును క్షణములోలెఁ గడపి వనవాసాంతమున నేను మిమ్మయోధ్యలోఁ గలసి కొనెద.

భరతుడు:—సర్వజ్ఞుఁడవగు నీకడనేఁ జెప్పవలసిన దేదియును లేదు. మనవంశమున-మనవంశమననేల? సకలరాజవంశ ములను-జ్యేష్ఠుఁడు రాజ్యసింహాసనమునకు వచ్చుట సనా తనమైన యాచారముగా నున్నది. ధురావహనసమర్థులైన మీరిర్వురును దొలఁగించుకొని, రాజ్యభారమును నాపైఁ బెట్టినకతన, ఈ రాజ్యమున కెట్టిగతి పట్టునో చెప్పరాదు. రాజుబలహీనుఁడైన సామంతులు నీతిమార్గమును దప్పు దురు. ప్రజాక్షోభమును, అవినీతియుఁ బ్రజ్వరిల్లును. వర్ణ సంకరము వాటిల్లును. ఇన్ని యనర్థముల కాస్పదమైనయీ వనవాసమునకుఁ బరాఙ్ముఖుఁడవగుటనీకుఁ బరమధర్మము. తండ్రియాజ్ఞ యవశ్యకర్తవ్యమేని ఆ వనవాసము నీకు బదులు నేనాచరించి తండ్రిని సత్యవాక్యుని గావించెదను.

వసిష్ఠుఁడును రాముఁడు మరలి పురమునకువచ్చుటకను కూలములైన పూర్వరాజర్షి చరిత్రములఁ బెక్కింటి నుదాహ

రించెను. తల్లులు వాత్సల్యపూర్వకముగా వేఁడికొనిరి. ఎన్నియైనను, శ్రీరాముని మనస్సు దిరుగదయ్యె. ధార్మికులు దృఢమనస్కులుగదా! అప్పుడు భరతుఁడు చేయునదిలేక, రాముని ప్రవాసకాలమున సింహాసనమధిరోహింపఁ దన కిష్టములేమిం జేసి యాయన తొడిగికొనియున్న పాదుకలు తనకిమ్మని వేఁడుకొని రామునితో,

"అన్నయ్యా! నీవెక్కవలసిన సింహాసనమును నిర్భాగ్యుఁడు-ఈభరతుఁ డధిరోహించువాఁడుగాఁడు. నీవులేనికాలమున నీపాదుకలే యీరాజ్యభారమును వహింపఁగలవు. నేను రాజ్యకార్యముల నీపాదుకలకు వినిపించుచు, నీవలెనే జటాధారినై యయోధ్యాపట్టణములోని కడుగుపెట్టక సకలభోగవర్జనుఁడనై దినములు లెక్కపెట్టుకొనుచు నెందేనిఁ గాలమ్ము గడపెదను. పదునాల్గవసంవత్సరము తుదిని నీవు రావేని, నీపాదములు సాక్షిగా- ఈనాతల్లుల పాదములసాక్షిగా-అగ్ని ప్రవేశము గావించెదను" అని ఘోరప్రతిజ్ఞ గావించెను. ఈ యన్నదమ్ముల సంభాషణములు వినుచున్న యాఋషిముఖ్యులు భరతుని చిత్తశుద్ధిని భ్రాతృభక్తికిని వెఱఁగుపడిరి. అదృశ్యులై యాకాశమున విమానముల నిలిచి యీభాషణముల నాలించుచున్న బర్హిర్ముఖులు, రావణవధకుఁ బూర్వరంగము నిరంతరాయముగా నేర్పడినదిగదా యని లోలోన సంతోషపడుచు యథేచ్ఛముగాఁ బోయిరి.

*　*　*　*

భరతుని చిత్తవృత్తి గాలిలోని దీపకళికవలె నల్లలాడుచుండెను. అయోధ్యనుండి వచ్చునపుడు భరతునకు శ్రీరాముని మరలఁ దోడ్కొనిపోవచ్చునని కొండంత యాశయుండెను. అది నేఁడు విఫలమైపోయినది. ఎవ్వఁడు తనతండ్రి తర్వాతఁ దనకు పూజనీయుఁడో, యెవ్వని బాల్యమునుండి తన ప్రాణములకన్న నధికముగఁ బ్రేమించెనో, యెవ్వని సౌజన్యమునుగూర్చి తా వెఱఁగుపడుచుండెనో, యెవ్వని బల పరాక్రమాదులు రాజ్యాధికారవహనమునకుఁ బరమసమర్థుఁడని బోధించుచుండెనో, యెవ్వని సుకుమారాకార ముత్తమ భోగయోగ్యమై వనవాసానర్హతను బ్రతిక్షణము ప్రతిబోధించుచుండెనో, అట్టి యగ్రజుఁడు. అట్టి సుగుణరాశి, అట్టి మహాపరాక్రమశీలుఁడు, అట్టిశ్రీరాముఁడు జానకీసహితుఁడై యరణ్యమున నగచాట్లు పడుచుండఁగాఁ దానెట్లు పురికిఁ బోగలఁడు? వీరచటనుండుట తన వనవాసనియమమునకు భంగకరమని శ్రీరాముఁడు వీరిఁ బురికిఁబొమ్మని వేగిరింపఁ దొడఁగెను. కావున వసిష్ఠానుమతిని వార లారాత్రి వేకువఁ బయనమైరి. అప్పుడు కొనయాసయు వదలుకొని కొడుకు గోడండ్రఁ బదునాల్గేండ్లు వనవాసమున కప్పగించి మరలుచున్న కౌసల్యచిత్తములో నివిషాదమునుజొచ్చిచూడవలయుఁ గాని వర్ణిపనలవికాదు. శ్రీరాముని దోడ్కొని పోవుటకుఁగాఁ దెచ్చిన పట్టంపు టేనుఁగుపైఁ బాదుకలు పెట్టి భరతశత్రు

ఘ్నులు పాదచారులై వచ్చుచుండిరి. తక్కినవారు వారి ననుగమించుచుండిరి. వారు భరద్వాజాశ్రమముచేరి యా మహర్షికి జరిగిన వృత్తాంతములు విన్నవించి కొంత విశ్రమించి యావల నయోధ్యకుఁ బైనమైరి.

రాముఁడరణ్యవాసము మానుకొనిన వార్త యయో ధ్యలో నల్లుకొనిపోయెను పౌరులువిన్నఁదనముదోఁపు మోము లతో నీదుర్వార్త నొకరితోనొకరు చెప్పుకొనుచుండిరి. చంద నక్షత్రశూన్యమైన వియన్మండలమువలెఁ గాంతిహీనమైన యయోధ్యాపట్టణమును భరతుఁడు చూడ నొల్లకుండెను. కాని తల్లులనచటఁ జేర్పవలసియున్నందున, రాజవీథినుజ్జగించి యొకత్రోవను బురప్రవేశముగావించి, సింహసంచారములేని గిరికందరములవలెనున్న రాజభవనములఁ దనతల్లుల నునిచి యాప్రాంతనే ప్రక్కఁ దూర్పుననున్న యొకపల్లియ (నంది గ్రామము) లో నుండితాను రాజకార్యముల నెఱవేర్చుటకుఁ దగిన యేర్పాటులెల్లఁ గావించుకొనెను. కతిపయామంత్రివర్గ ముతో బయలుదేరి, యయోధ్యలో జలప్రాశనమైనఁ జేయక, శ్రీరాముని పాదుకలు శిరమునధరించి పాదచారియై రాజవీథిని బోవుచున్న భరతునిఁజూచి పౌరు లద్భుతవిషాదభరితులైరి.

నవమాధ్యాయము

భరతుఁడు నందిగ్రామమునఁ బాదుకాముఖమున రాజకార్యములు నిర్వర్తించుచుండెను. ఆతఁడు సూర్యోదయమునకు మున్ను నిద్రలేచి క్షత్త్రియోచితములైన కల్యకర్మముల నాచరించి ౮,౯ గంటలకుఁ బాదుకాధిష్ఠితమైన సింహాసనము నొద్దకు వచ్చెడువాఁడు. అక్కడఁ దన దర్శనమునకు వేచియున్న సామంతులకును, ఇతరజనులకును దర్శనమిచ్చి పాదుకలు ప్రమాణముగాఁ దనయంతరాత్మ కెవ్వి శాస్త్రవిహితములని తోఁచునో యట్టియాజ్ఞలఁ బ్రతిపాదించి మధ్యాహ్నమునకు లోని కేఁగెడివాఁడు. అప్పుడు క్షున్నివృత్తికొఱకైన యల్పఫలమూలముల భుజించి తక్కుకాలము పూర్వరాజర్షిచరిత్రములు వినుటయందును, వేదశాస్త్రపురాణప్రసంగములయందును వృద్ధజనులతోడఁ గాలమ్ము గడుపుచుండెను. భ్రాతృవిరహదుఃఖమువలనఁ గలిగిన శరీరవైవర్ణ్యమునకుఁ దోడు జటాధారణాదులవలననైన మార్పువలన భరతుని గుఱితించుటయే యసాధ్యముగా నుండెను. అల్పాహారమువలనను, ఎన్నఁడు నలవాటులేని యితర వ్రతచర్యలవలనను ప్రకృతి సుకుమారుఁడైన భరతుఁడు కృశించి తొల్లి శల్యావశిష్టుఁడైనప్పుడు, ఈ నియమములు మార్చుకొనుమని మిత్రులు పెక్కుతెఱఁగుల బోధించిరి. కాని, రామునితోడి పునస్సమాగమ మగునంతదనుక నీనియమములవలన నేమైన నగుఁగాక వానిఁ ద్యజింపవలనుపడదనియు, రాజ్యాధికార

యోగ్యుఁడైన యగ్రజుఁ డరణ్యమునఁ దపోవృత్తినుండఁ దాను భోగానుభవము సేయుట గురుద్రోహమనియుఁ జెప్పి భరతుఁడు తనపట్టు వీడకుండెను. భరతుని యుల్లాసముకొఱకు సామంతులు నాటకాదులు నృత్యాదులు పెక్కులు కల్పించుచుండిరి. కాని తాను రాజుగాఁడనియుఁ బాదుకలు కార్య నిర్వాహణము సేయుచున్నవనియుఁ జెప్పి తాను, అట్టివాని దర్శింపకుండెను. సుఖహేతువులైన వస్తుదర్శనములుగూడ భరతునకుఁ జింతనే గావించుచుండెను 'జానకీసహితుఁడైన రామునకుండవలసిన యీ భోగములు నాకేల? ఆయన పాద ధూళి ధరించుటకుఁగూడ నేనర్హుఁడనుగాను' అని భరతుఁడు చెప్పుచుండెను. అట్టి మహనీయుని సాన్నిధ్యమున రాష్ట్రి మెల్ల ధర్మమయమై పోయెను. అహింసాపరులయిన మహా ర్షుల యాశ్రిమములఁ గ్రూరసత్త్వములు జాతివైరమును దక్కి కరుణకలిగియుండునని మనము విందుముగదా! భరత రాజ్యమున నట్టిదియే ఘటిల్లెను. చోరులు దొంగతనము మానుకొనిరి. జారత్వ మనునది దుష్కావ్యాలాపముల యందుఁ జూడవలసినదే. స్వప్రయోజనపరత్వము నామ మాత్రావశేషమయ్యెను. రాజభక్తిమిన్నందెను. 'భరతుని యాజ్ఞ' యన్నఁజాలును. అది బ్రహ్మాస్త్రమే. ధర్మము యొక్కశక్తి యప్రతిద్వంద్వ మని యెల్లరకుఁ దోఁచిపోయెను. వర్ణాశ్రిమాచారములు, గురుదేవతాభక్తి, వేదవిశ్వాసము, అన్నియును బ్రిస్ఫుటము లయ్యెను. ఇఁక సామంతరాజులు భరతుఁడన్న భగవచ్ఛబ్దమునకుఁ బర్యాయపదమని వాడు కొనఁజొచ్చిరి. పుణ్యతీర్థావగాహవమునకన్నఁ, బుణ్యక్షేత్రి

దర్శనముకన్న భరతుని జూచుట యెక్కువఫల మిచ్చునది యని ప్రజలు దలంపఁ దొడఁగిరి. దండనీతితోఁ బనియే లేక పోయెను. ధర్మాతిక్రమణ మసాధ్య మయ్యెను.

భరతుఁడు నందిగ్రామమున రాజ్యము చేయుచుండెను తొల్తటి విషాదవేగము కాలక్రమమునఁ గొంత తగ్గినను రామసందర్శనేచ్ఛ భరతుని మనస్సున విడనాడక తాండవ మాడుచుండెను. 'అరణ్యవాస మెప్పుడు పూర్తియగునా? శ్రీరాముఁడయోధ్యకు మరల నెప్పుడు వచ్చునా? చతురంగ బలకోశవసుధాన్యములతోడ నేనీ రాజ్యము నాయన కెప్పు డప్పగింపఁ గలుగుదునా?' యనిభరతుఁడు దినములు లెక్క పెట్టుకొనుచుండెను. ఐన నొక్క దినమా? రెండు దినములా? పదునాలుగేండ్లు గడవవలయు!

చిత్రకూటమునుండి మరలివచ్చిన కొన్ని దినముల వఱకు భరతునకు శ్రీరాములవార్త తెలియుచుండెను. ఆవల వార్తలువచ్చుటుడిగెను. ఆరణ్యకుల నెవ్వరి నడిగినను వారు చెప్పనేరకుండిరి. రామలక్ష్మణులే దిక్కునకేఁగిరో, యేమైరో యెవ్వరికిని దెలియకుండెను. వారు దండకారణ్యము ప్రవేశించినదిగాని, పంచవటికి వచ్చి యక్కడ శ్రీరాముఁడు సీతను గోల్పోయినదిగాని, పాపము! భరతున కేదియుఁ దెలియదు. సీతా నిమిత్తమై రామరావణులకుఁ బాటిల్లిన ఘోర సంగ్రామముగాని, యందు హనుమదాదిసహాయ్యమున శ్రీరామున కొడఁగూడిన జయముగాని, సీతాపరీక్షణము పరిగ్రహముగాని భరతునకు నేమియుఁ దెలియదు, యదార్థము

లైన యిట్టి యుదంతములు దెలియకున్నను, శ్రీరాముఁడు సముద్రమును దాఁటి రావణునితోడి యుద్ధమున కుపక్రమించిన తర్వాత నపకారతత్పరులైన రక్కసులు కొన్ని మాయలుపన్ని భరతునకు సంశయ విషాదముల వెలయించుచుండిరి. ఒకపరి, దండశూకుఁ డను రాక్షసుఁడు మునివేషధారియై వచ్చి లక్ష్మణుఁ డరణ్యమునఁ గ్రూరసత్త్వముల పాలయ్యె నని చెప్పి మిక్కిలి యలజడి కలిగించెను. వేఱొక్కపరి, ఇంకొక్కఁడు శ్రీరాముఁడు రావణాసురునిచేత హతుఁడయ్యెనని నమ్మకము పుట్టఁ బల్కి భరతునిఁ బ్రాయోపవేశము సేయింప నుద్యమించెను. ఇట్టి రాక్షసమాయలు దైవానుకూల్యమున బయల్పడి కార్యము మించుటకున్న మాయావులైన యచ్చెనఁటి రక్కసులే ప్రమందుచుండిరి ౧౦ సంవత్సరములు- ౧౧ సంవత్సరములు-శ్రీరాములవార్త దెలియకుండెను. పాపము! మన భరతుఁ డేమి సేయగలఁడు? పదునాల్గవ సంవత్సరముగూడఁ గడచిక్కుచుండెను. రామలక్ష్మణుల జోబడి లేదు. అరణ్యములలో సంచరించునపుడు సింహశార్దూలముల పాలైరో, పిశితాశనుల చేతులనే పడిరో, ప్రవాహములు వనవహ్ని ఇత్యాదిసందర్భములనే చిక్కుకొనిరో, ఈపదునాల్గేండ్లలో జానకీసహితులైన రామలక్ష్మణు లెట్లయిరో యని భరతునకుఁ జింత యపారమయ్యెను. పదునాలుగేండ్లకు శ్రీరాముఁడు మరలివచ్చునని యనుకొనుచున్న భరతునియాశ వ్యర్థమే యయ్యెనా? ఆయన వారి యరిష్టనివృత్తికై నందిగ్రామమునఁ గావించుచున్న శాంతిక్రియలు నీటనే గలసెనా?

ఒక్కనాఁటి సాయంసమయమున సంధ్యాకార్యములు దీర్చి భరతుఁడు వసిష్ఠాదిసహితుఁడైన యగ్నిసాన్నిధ్యమునఁ గూరుచుండి యుపనిషత్తులు చెప్పుచున్న బ్రాహ్మణులతోడ నర్థవిచారము చేయుచుండెను. వేదపఠనానంతరము బ్రాహ్మణులు పోఁగా, భరతుఁ డీశ్వరాధ్యానతత్పరుఁడై కొంతతడవు కన్నులు మూసికొని కూరుచుండెను. "శ్రీరాముఁడు క్షేమముగా నున్నాఁడు. జానకీసహితుఁడై లక్ష్మణునితోడ లంకనుండి పుష్పకవిమానమున వచ్చి భరద్వాజాశ్రమమున నుండి యీ శుభవార్త ముందుగా మీకుఁ దెల్పుటకు నన్నంపినాఁడు" అను మాటలు భరతునకు శ్రుతిగోచరములయ్యెను. 'ఇదియేమి స్వప్నమా? కాక మనోవికారమా?' యని భరతుఁడు కన్నులు దెఱచి చూచునంతకు తనయెదుట మేరుపర్వతమువలెఁ బచ్చని కమనీయవిగ్రహమును, మిక్కిలి యెఱ్ఱవాఱిన నెమ్మొగమ్మును, పిశంగనేత్రములును వెలుఁగ బ్రహ్మవర్చస్వియైన యొక కపిశ్రేష్ఠుఁడు పొడకట్టి "నేను హనుమంతుఁ డనువాఁడను, వాయుదేవుని కుమారుఁడను, శ్రీరాముని దాసుఁడను, నేను మాయావులైన రక్కసులలో నొక్కరుఁడగాను, అట్టివారెల్ల లంకలోనే నిహతులైరి. నన్ను సంశయింపకుము" అని తన్నుఁ దానెఱింగించుకొని శ్రీరాముఁడు చిత్రకూటము వదలినదిమొదలు. అంతవఱకు జరిగిన విశేషముల నన్నిటిఁ బూసగూర్చినట్లు భరతునకుఁ జెప్పెను. భరతుఁడు ముహూర్తమాత్ర మానందముచేతఁ బరవశుఁడై యేమియుఁ దోఁప కూరకుండెను. "వానరోత్తమా! ఇట్టి శుభవార్త దెచ్చి నాప్రాణములు నిల్పిన నీ

మేలునకుఁ బ్రతిక్రియ చేయ నాకుఁ దోఁపకున్నది. స్వామి
భక్తిభరితుండవైన నిన్నుఁ జూచుటచే నాజన్మము సఫల
మైనది." యని యాంజనేయుని గౌఁగిలించుకొని సత్కరించి
యందఱ హెచ్చరించి భరతుండు సపౌరపరివారముగాఁ దల్లుల
తోడఁ దమ్మునితోడఁ బురోహితులతోడ రాముని సందర్శింప
బోవుటకు బయలుదేఱెను. అంతలోన శత్రుఘ్నుఁ డయోధ్యా
పట్టణము నపూర్వశృంగారకళాసమగ్రముగా నలంకరింప, నంది
గ్రామమునుండి యయోధ్యకుఁ బోవుమార్గము నత్యంత
సుగమమ్ముఁ గావింపఁ దగువారి నాజ్ఞాపించెను.

భరతాదులు వాలుకినదియొద్దకుఁ బోవునంతకు వాన
రులు గోమతీతీరమును దాఁటియుండిరి. పైకుణములోన
శ్రీరాముని పుష్పక మెల్లరకు దృగ్గోచరమయ్యెను. అప్పుడు
వనవాసదీక్షఁ జేసి గుఱితింపరాకయున్న రామలక్ష్మణులను,
సీతాదేవిని, బూర్వపరిచయము లేకునికి నజ్ఞాతులై యున్న
సుగ్రీవ విభీషణాదులను హనుమంతుఁడు పేరుపేర భరతు
నకుఁ గౌసల్యాదులకును జూపి యొక్క పెట్టున శ్రీరాముని
విమానము నొద్దకుఁ బోయి భరతాదులు వచ్చియున్నారని
విన్నవించెను. పుష్పకము ధరణీతలమునకు దిగియెను. అప్పుడు
రథముడిగ్గి తలఁదాల్చుకొని తెచ్చుచున్న పాదుకలను బట్టి
గుఱితింపఁ గలిగెఁగాని లేకున్న శ్రీరాముఁడు భరతుని గుఱి
తింపనేనేరఁడు కట్టుకొనియున్న కృష్ణాజినములు, ధూళిధూసర

రితములైన మేనులు, వ్రేలాడు జడలు, కృశాంగములునై తాపస వేషములతో దూరమునుండి వచ్చుచున్న తమ్ములను జూచి శ్రీరామునకే యాశ్చర్యము కలిగెను. కౌసల్యాదులును గలిసికొనిరి. ఈ సమాగమమున నన్నదమ్ములకును, తల్లులకును, పౌరులకును, ఎల్లరకుఁ గలిగిన మహాహ్లాదము వర్ణనాతీతమైయుండెను. దశరథుఁడు లేని కొఱంత యొక్కటి యుండఁబట్టి సరిపోయెగాఁక లేకున్న నిర్వాచ్య మహానంద సముద్రమగ్నులైన వీరేమైయుందురో !

భరతుఁడు పాదుకలు రాముని కాళ్లఁదొడిగి "నృపోత్తమా! నీయాజ్ఞఁజేసి నీకు భృత్యుండనై యీ పదునాలుగేండ్లు రాజ్యభారము వహించితిని. నిన్నీ యయోధ్యాపట్టణమునఁ గలసికొని, యీ రాష్ట్రమును మరల నీకప్పగింపఁగలుగుటఁ జేసి నాజన్మము సఫలమైనది. నేఁ గృతార్థుఁడను. మాతల్లి కైకయొక్క కోర్కియు, నటుపై నాసంప్రార్థనమును నీవాచరించుటచేత మాకు మఱవరాని మహాగౌరవము నాపాదించితివి. ఇంతకన్న నేను గోరఁదగిన యభ్యుదయ మేమియును లేదు" అని చెప్పి నమస్కరించెను. దేవతలు కుసుమవృష్టిఁ గురిసిరి. ఆవల నందఱును నందిగ్రామమునకుఁబోయి యక్కడ నలుగురుకుమారులును దీక్షావిసర్జనము గావించుకొని, సముచిత వసనభూషణాదులు ధరించి, నూత్న శృంగార కలితమైన సీతాదేవితో సకలపరిజనముతో నయోధ్యాపట్ట

ణము చేరి యచ్చట నపూర్వవిభవముతో - అమరావతీపట్టణమునందు దేవేంద్రుఁడువలె—వసిష్ఠాది మహామునులచేత శ్రీరాముఁడు పట్టాభిషిక్తుఁ డయ్యెను.

ఉపసంహారము.

చ. కరగతమైన రాజ్యరమఁ గానునకుఁ గొన కార్యధర్మ ను
స్థిరత నఖండసంపదలు జ్యేష్ఠునకిచ్చె; నతం డయోధ్యకుఁ
మరలెడు నంత కుగ్రనియమమ్ములఁ బుచ్చెఁ జతుర్దశాబ్దముల్;
భరతుని సత్త్వవర్తనము పాఠకులారా! తలంచి చూడుఁడీ.

చ. ఎఱుఁగమె తోడబుట్టువుల నెందఱనో సహజార్థధర్మముల్
జెఱచినవారి! స్వార్థరతిచేఁ గపటాత్మకులైనవారి; న
త్రెఱుఁగునఁగాక సర్వజగతీస్పృహణీయచరిత్రుఁ డైన యీ
భరతుని మర్త్యమాత్రుఁ డనవచ్చునె? దేవుఁడ యంట పొచ్చెమే ?

సీ. తనకు రాజ్యముఁగూర్పఁ దల్లి గావించిన
కుటిలతంత్రమున కీకొనఁగలేదు ;
అవల వసిష్ఠాదు లర్థవాదము లాడ
వెసఁ దదుక్తులు చెవిఁబెట్టలేదు;
అడవి శ్రీరాముండె యాదేశ మిడ రాజ్య
మింపారఁగొన నిచ్చగింపలేదు;
కడువిరాగులనైన నుడికించు నల దురా
శాపిశాచికిఁ జోటొసంగలేదు;

తే. ధర్మనిష్ఠాభిరతియు, సోదరజనైక
పరతయును దోఁపఁ గార్యముల్ జరిపివాఁడు;
ధరణిరాజ్యమ్ము తృణమట్లు దలఁచివాఁడు;
భరతునకు సాటి యన్యుఁ డొక్కరుఁడు గలఁడె ?

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తే. [illegible]
సిరి మగలుగొల్ప విక్రమములు [illegible]
అన్న కమృతమ్ము నిడి [illegible]
భరతుడు [illegible]

చ. ఎదుటన యుండ దే రామునిభుడు, దేని విచిత్రమూ లక్ష్మణుండు [illegible]
తీవు వ్రతంబు సల్పెనన? [illegible] భ్రాతృ[illegible]
బదియును నాలుగేడులు తపం బొనరించె నితం డయోధ్యలో;
నదురితశీలుడీ భరతు డట్టియతమ్ములు నగ్గరే రొటుకా?

మ. కతయో, గాక యథార్థమో, యెటులయినన్ గాకుత్స్థచారిత్ర మం
చితమై యొందఱి సీతలన్ భరతులన్ శ్రీరాములన్ గూర్చె భా
రత వర్షమ్మున; దావ్యశాశ్వయమహాగ్రంథైక నిర్దేతకున్
నతి గావించెద బట్టుపుట్టువునకున్ జ్ఞానైకవారాశికిన్.

సంపూర్ణము